విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 25, ఆగస్టు 2024 | 8 పేజీలు

కిటకిటలాడిన గండి క్షేత్రం

పోటెత్తిన భక్తజన సందోహం

విశాలాంధ్ర-వేంపల్లి: పులివెందుల నియోజకవర్గం పేట మండలం ఆరేళ్ల మడక పంచాయతీ పరిధిలో వెలసిన గండి క్షేత్రం శనివారం భక్తజన సందోహం నడుమ కింకిరిసింది. శ్రావణమాసం మూడో శనివారం కావడంతో స్థానికంగానే కాకుం డా సుదూర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలి రావడంతో గండి క్షేత్రం

-2లో

క్రీడలతోనే ఆత్మవిశ్వాసం

- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి : క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంచి మంచి ఆరోగ్యాన్ని అందిస్తాయని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడ మైదానంలో ఏఐఎస్ఎఫ్ 89వ వార్షికోత్సవం సందర్భంగా అండర్ 17 విభాగంలో వివిధ క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని విద్యార్థులు క్రీడలలో పాల్గొని రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకు రావాలన్నారు. విద్యార్థులు చదువుపైనే కాకుండా క్రీడలలో కూడా రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ప్రభుత్వం క్రీడాకారులకు అన్ని రంగాలలో మొదటి ప్రాధాన్యతనిస్తోందని క్రీడాకారులు ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందిపుచ్చుకోవాలన్నారు. ఈ క్రీడా పోటీలలో ఓడిన వారు నిరుత్సాహం చెందకుండా రాబోయే క్రీడలలో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. ఈ సందర్భంగా వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన వారికి మంత్రివర్యులు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్: రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ఉదయం 6 గంటల నుంచి అర్జీలు స్వీకరిస్తూ సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు వెళుతున్నారు. శనివారం చిన్నమండెం మండలం, బోరెడ్డిగారిపల్లెలోని తమ నివాసం నందు నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఉదయం 6 గంటల నుంచి ప్రజలు తమ సమస్యలను అర్జీ రూపంలో మంత్రివర్యులకు విన్నవించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ఏ ఒక్కరు సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లాలో ఏ ఒక్కరు సమస్యలతో బాధపడకూడదనే ముఖ్య ఉద్దేశంతో ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రజా దర్బార్ ద్వారా స్వీకరించిన అర్జీలను అప్పటికప్పుడే సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్యలు పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో ప్రజలకు సుపరిపాలన అందించే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు.

అన్నదానం గొప్ప పుణ్య కార్యక్రమం: అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్ప పుణ్య కార్యక్రమని రాష్ట్ర రవాణా,

-5లో

గృహనిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలి..!

కలెక్టర్ శివశంకర్ లోతేటి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : గృహ నిర్మాణ పథకంలో.. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాన్ని అధికమించి.. రాష్ట్ర స్థాయిలో జిల్లాకు మంచి గుర్తింపు తీసుకు రావాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) హాలులో.. జిల్లాలో పేదలకు గృహ నిర్మాణ పథకంలో భాగంగా.. ప్రభుత్వం చేపట్టిన హౌసింగ్ పనుల పురోగతిపై హౌసింగ్ పీడి కృష్ణయ్య లతో కలిసి జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి.. జిల్లాలోని హౌసింగ్ డిఈలు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర చేపట్టిన పేదలందరికీ సొంతింటి కల సాకారం చేసే హౌసింగ్ పథకంలో భాగంగా.. జిల్లాలో ఇప్పటికే గృహాలు మంజూరై, ఇంటి నిర్మాణాల ప్రక్రియలో వెనుకబడిన ప్రాంతాల్లో త్వరిత గతిన నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం గృహ నిర్మాణాలు చేపడుతున్న కాంట్రాక్టర్లు నాణ్యతతో ఎలాంటి రాజీ లేకుండా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇసుక పాలసీకి లోబడి ఇసుకను సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఇసుక అవసరం ఉన్న లేఅవుట్లలో పనులు చేపడుతున్న కాంట్రాక్టర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇసుకను సరఫరా చేయడం జరుగుతుం దన్నారు. కొత్తగా హౌసింగ్ పథకంలో లబ్ధిదారులకు అక్టోబర్ 2 నుండి ప్రారంభం అయ్యే నూతన గృహ నిర్మాణ ప్రక్రియలో తప్పకుండా.. ఇంకుడు గుంతలు ఎరపాటు చేయాలన్నారు. నీటిని భవిష్య తరాలకు కూడా అందేలా.. పొదుపు చేసుకోవాలని గ్రామస్థులకు

-5లో

వాహనం ఢీకొని కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-రామాపురం: కర్నూలు- చిత్తూరు40 వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం గువ్వలచెరువు సమీపంలోనే ఆంజనేయ స్వామి గుడి సమీపంలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని బెటాలియన్ కానిస్టేబుల్ రేఖం కృష్ణయ్య కు తీవ్ర రక్త గాయాలు అయినట్లు ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కడప టౌన్ లో నివాసముంటున్న రేఖం కృష్ణయ్య. కడప ఎస్పీ ఆఫీసులో పనిచేస్తున్నడు తను స్వగ్రహం గువ్వల చెరువు కొత్తపల్లి కు ఏపి04 బివి 7806 నెంబర్ గల స్కూటర్లో వచ్చి తన భూములను బంధువులను కలిసి మాట్లాడి తిరిగి కడపకు వెళ్తుండగా గువ్వలచెరువు సమీపంలోని

-5లో

ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్ల రీవెరిఫికేషన్ పగడ్బందీగా చేయాలి

- రాష్ట్ర భూ పరిపాలన శాఖ అదనపు కమిషనర్ ఎన్.ప్రభాకర్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్ల రీ వెరిఫికేషన్ ప్రక్రియను ప్రభుత్వ నిబంధనల మేరకు పక్కగా చేయాలని రాష్ట్ర భూ పరిపాలన శాఖ అదనపు కమిషనర్ ఎన్.ప్రభాకర్ రెడ్డి సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీసీ హాలులో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్లు, ఆర్డీవో, రెవెన్యూ అధికారులతో రాష్ట్ర భూ పరిపాలన శాఖ అదనపు కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలం లో ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్లపై జరుగుతున్న రీ వెరిఫికేషన్ ప్రక్రియకు సంబంధించి చేపట్టిన చర్యల గురించి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి వివరించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి వీరబల్లి మండలంలో ఫ్రీ హోల్డ్ కు సంబంధించి 296 రిజిస్ట్రేషన్లను విచారణ చేయడం జరుగుతోందని, ఇప్పటివరకు 161 రిజిస్ట్రేషన్ల సర్వే నంబర్లను క్షేత్రస్థాయిలో విచారణ చేయడం జరిగిందన్నారు. మిగిలిన వాటిని వేగవంతంగా పరిశీలన పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. అనంతరం రాష్ట్ర భూ పరిపాలన శాఖ అదనపు కమిషనర్ మాట్లాడుతూ ఫ్రీ ఓల్డ్ భూముల రిజిస్ట్రేషన్లలో పలు అక్రమాలు జరిగినట్లు ప్రభుత్వానికి పలు ఫిర్యాదులు అందడం జరిగింది. ఈ మేరకు రాష్ట్రంలోని అన్నమయ్య, వైయస్సార్ కడప, చిత్తూరు, తిరుపతి, సత్యసాయి, ప్రకాశం

-5లో

స్టడీ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పుత్తా

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక మండల అభివృద్ధి కార్యాలయం సమీపం వద్ద నూతనంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఎడ్యుకేషన్ స్టడీ సెంటర్ ను శనివారం కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి యువ నాయకులు పుత్తా లక్ష్మిరెడ్డి చేతుల మీదుగా స్టడీ సెంటర్ ను ప్రారంభించారు. ఆచార్య నాగార్జున యస్ యోగి వేమన వర ద్వార విద్యా కేంద్రాలు అనుసందంగా ఉన్నాయన్నారు అంతకు ముందే శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఎడ్యుకేషన్ సెంటర్ ప్రిన్సిపాల్ చంద్ర ఎమ్మెల్యేకి యువ నాయకులకు ఘనంగా పూల దండల శాలువాలతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు విద్యను దూరం చేసుకుని ఇబ్బం దులు ఎదుర్కొంటున్న విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ఓపెన్ పాఠశాల దూరం విద్యా విధానం ద్వారా విద్యను కోల్పోయిన విద్యార్థులు తమ విద్యను సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. ఓపెన్ పాఠశాల, నందున పదవ తరగతి ఇంటర్ డిగ్రీ పీజీ దూరవిద్య అందుబాటులో ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర భాష మాజీ ఉపాధ్యక్షుడు వాసుదేవ రెడ్డి కంకర సుబ్బారెడ్డి జంపాల నరసింహారెడ్డి ,నాయకులు పాల్గొన్నారు.

29న జాతీయ క్రీడ దినోత్సవం

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల కేంద్రంలోని ఆంధ్ర ప్రదేశ్ బిఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాల పాఠశాలలో ఈనెల 29వ తేదీన జాతీయ క్రీడారంగం దినోత్సవం బ్రహ్మంగారి మఠం మండల పరిషత్ అధ్యక్షులు, ఎంపీపీ చిలేకాం పల్లె వీరనారాయ ణరెడ్డి ఈనెల 29వ తేదీన ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్, గురుకుల కళాశాల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు పోటీ రంగని నిర్ణయిం చడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరుకావాలని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ పద్మనాభ మూర్తి సిబ్బందితో కలిసి ఎంపీపీ ఛాంబర్ లోకి వెళ్లి ఆహ్వానించారు. ఈనెల 29న పాఠశాలలో జరిగే క్రిడా రంగ దినోత్సవం ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మేజర్ ధ్యాన్‌చంద్రన్ జయంతి వేడుకలు, గిడుగు వెంకట రామ మూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు భాష దినోత్సవం పాఠశాలలోని వేడుకలు నిర్ణయించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ఎంపీపీని ఆహ్వానించడం జరిగిందని ఆయన తెలిపారు. ఎంపీపీ వీరనారాయణరెడ్డి మాట్లాడుతూ చదువుతోపాటు క్రమశిక్షణ తో కూడా ఉండే విధంగా విద్యార్థులను చూడాలని వారికి సూచించారు.

వైవియూ ఇంచార్జ్ వీసీని తొలగించాలి

విశాలాంధ్ర - బద్వేలు : అవినీతి అక్రమాలకు అనైతిక అసాంఘిక కార్యకలాపాల కు ఇన్చార్జి విసి ఆచార్య కె. కృష్ణారెడ్డి ని తొలగిం చాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఏరియా నాయకులు బి. అనిల్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయం జె వి.. భవనం నందు నిర్వహించిన సమావేశంలో. అనిల్ మాట్లాడుతూ... ఆచార్య కె. కృష్ణారెడ్డి. అవినీతి అక్రమాలు అనైతిక అసాంఘిక కార్య కలపాలకు లైంగిక వేధింపులకు పాల్పడిన వారు ఉన్నత పదవుల్లో ఉండటం క్షమించరాని నేరమన్నారు ప్రొఫెసర్ కృష్ణారెడ్డి గత ప్రభుత్వ అండదండలతో కృష్ణ యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా వున్నప్పుడు అవినీతి అక్రమాలు అనైతిక కార్యకలాపా లకు పాల్పడ్డారన్నారు దీనిపై ఏసీబీ విచారణ కూడా చేశారన్నారు వైవీయూ ప్రిన్సిపాల్‌గా వున్నప్పుడు కొంతమంది మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించరన్నారు కాల్ రికార్డ్ కూడా ఉన్నాయని ఇలాంటి వ్యక్తికి. సపోర్ట్ చేస్తున్న వారికి. మానవత్వం ఉండాలని అన్నారు వెంటనే కే. కృష్ణారెడ్డి వి సి గా తొలగించాలని.. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధంగా ఉన్నామని వారు అన్నారు.. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నాయకులు, విజయ్, కార్తిక్, మధు, సునీల్, మల్లేష్ పాల్గొన్నారు.

చప్పిడి నారాయణమ్మ నేత్రదానం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణం చెన్నారెడ్డి కాలనీ కి చెందిన చప్పిడి నారాయణమ్మ (90 సంవత్సరాలు) మరణించడం తో ఆమె కుమారుడు ముని గోపాల్ రెడ్డి, కోడలు, ఉపాధ్యా యురాలు భగీరథమ్మ, కుమార్తె మునెమ్మ, అల్లుడు నాగిరెడ్డి, మనవడు ముని సందీప్ రెడ్డి, హరికిషోర్ రెడ్డి, హరి కృష్ణారెడ్డి,మనవరాలు అర్చన లు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజుకు సమాచా రం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతురాలి స్వగృహం నందు పార్దివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపినట్లు తెలిపారు. నేత్రదా నానికి అంగీకరించిన కుటుంబ సభ్యులను విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి క్రిష్టారెడ్డి, ఉపాధ్యాయురాలు శైల శ్రీ, బంధు వులు, సన్నిహితులు, సేవా సమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

తులసిదేవి నేత్రదానం: పులివెందుల పట్టణం పార్నపల్లి రోడ్ లోని గోకనపల్లి తులసి దేవి (71 సంవత్సరాలు) శనివారం మరణిం చడం తో ఆమె భర్త చంద్రశేఖర్ రెడ్డి, కుమారుడు వెంకట రామారెడ్డి, కోడలు హేత,కుమార్తె మాధురి, అల్లుడు పవన్ కుమార్ రెడ్డి, అన్న లాయర్ కరుణాకర్ రెడ్డి లు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవా సమితి

నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతురాలు స్వగృహం నందు పార్దివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నేత్రదానానికి అంగీకారం తెలిపిన కుటుంబ సభ్యులకు బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

గ్రామసభల నిర్వహణ హర్షణీయం: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: రాష్ట్రంలో శుక్రవారం ఒకే రోజు 13,326 గ్రామ పంచాయితీలలో గ్రామ సభలు నిర్వహించడం హర్షణీయమని మాజీ రాజ్య సభ సభ్యులు తులసిరెడ్డి పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య సాధనలో ఇది తొలి అడు గు.ఇంకా చేయవలసింది చాలా ఉందన్నా రు. స్థానిక ప్రభుత్వాలు కాంగ్రెస్ మానస ప్రభుత్వాలు.73,74 రాజ్యాంగ సవరణల ద్వారా కాంగ్రెస్ పార్టీ వీటికి రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించిందని, రాజ్యాంగం లోని 11వ షెడ్యూలు ద్వారా 29 అంశాల మీద గ్రామీణ స్థానిక ప్రభుత్వాలకు,12 వ షెడ్యూల్ ద్వారా 18 అంశాల మీద పట్టణ స్థానిక ప్రభుత్వాలకు అధికారాలు కల్పించిందన్నారు. రాజ్యాంగం లోని 40 వ,243 జి అధికరణ ల మేరకు స్థానిక ప్రభుత్వాలు స్వయం ప్రతిపత్తి గల ప్రభుత్వాలుగా పనిచేయుటకు కావలసిన అధికారాలను రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక ప్రభుత్వాలకు ఇవ్వాలన్నారు. దురదృష్ట వశాత్తూ గత వైకాపా ప్రభుత్వం స్థానిక ప్రభుత్వాలకు నిధులు ఇవ్వకుండా,కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను మళ్లించి,సమాంతరంగా సచివాలయ,వాలంటీర్ వ్యవస్థలను ఏర్పాటు చేసి స్థానిక ప్రభుత్వాలను నిర్వీర్యం చేసిందని, దీంతో ఉత్సవ విగ్రహాలుగా, గారకాయలుగా,6వ వ్రేలుగా తయారు చేసిందన్నా రు. ప్రస్తుతం చంద్రబాబు ప్రభుత్వం సర్పంచుల అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించడం, గ్రామ సభలలో ఉపాధి హామీ పథకం పనులకు ఆమోదం తీసుకోవడం,గ్రామ పంచాయతీ లకు రు 2500 కోట్లు విడుదల చేయడం ముదావహమ న్నారు. ఇంకా చేయవలసిం ది చాలా వుంది.11 వ షెడ్యూలు లోని 29 అంశాల మీద గ్రామీణ స్థానిక ప్రభుత్వాలకు,12 వ షెడ్యూలు లోని 18 అంశాల మీద పట్టణ స్థానిక ప్రభుత్వాలకు పూర్తి అధికారాలు ఇవ్వాలి. సచివాలయాలను స్థానిక ప్రభుత్వాల పరిధిలోకి తీసుకురావాలి. నిరుపయోగం గా , దరిద్ర కేంద్రాలుగా దర్శనమిస్తున్న సంపద కేంద్రాలను వినియోగం లోకి తీసుకు రావాలి.గ్రామ పంచాయతీ లతో పాటు మండల పరిషత్తలను,జిల్లా పరిషత్తులను, మున్సిపాలిటీలను, మున్సిపల్ కార్పొ రేషన్లను బలోపేతం చెయ్యాలని అప్పుడే నిజమైన గ్రామ స్వరాజ్య మనిపించుకుంటుందని తులసిరెడ్డి వ్యాఖ్యా నించారు.

..గండిక్షేత్రం

(మొదటి పేజీ తరువాయి) జనసంద్రమైంది. యేటా శ్రావణమాసం వీరాంజనేయ స్వామికి ఉత్సవాలు నిర్వహిం చడం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో ఈ ఏడాది ఇప్పటికే రెండు శనివారాలు పూర్తయ్యాయి. మూడో శనివారం రోజున భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల మధ్య లాట జరగకుండా ట్రిబుల్ ఐటీ వాలంటీర్లు స్వచ్ఛందంగా సేవలందించారు. అలాగే ఈవో వెంకటసుబ్బయ్య అర్చకులు కేసరి స్వామిలు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడంతో మూడో శనివారం విజయంగా ముగిసింది. ఇక నాలుగో శనివారం కూడా ఇదే తరహాలో భక్తులకు సౌకర్యాలు కల్పిస్తామని ఆలయ అధికారులు తెలిపారు.

ఇసుక అక్రమ రవాణాపై మాట్లాడరేమి

వైస్ చైర్మెన్ బంగారు రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కుందూ, పెన్నా నదిలో జరిగే ఇసుక అక్రమ రవాణా పై పెద్దాయన, ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి నోరు విప్పి మాట్లాడాలని వైస్ చైర్మెన్ బంగారు రెడ్డి పేర్కొన్నారు. శనివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వైస్‌చైర్మెన్ బంగారు రెడ్డి మాట్లాడుతూ కామనూరు కుందూ నదిలో ఎమ్మెల్యే తమ్ముడి కుమారుడు ఇసుకను టిప్పర్ల ద్వారా సరఫరా చేస్తూ కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని అన్నారు. టిప్పర్లపై ఎన్‌వీఆర్ అనే అక్షరాలలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని అన్నారు. అలాగే అక్రమ రేషన్ బియ్యం కూడ అధికంగా టీడీపీ నాయకులు సరఫరా చేస్తున్నారని అన్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు జీలాని, అనిల్‌కుమార్, పోసా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన వాకమల్ల నరసింహా రెడ్డి

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేలు మున్సిపల్ కమిషనర్‌గా శుక్రవారం వాకమల్ల నర సింహారెడ్డి బాధ్యతలను స్వీకరించారు, ముందుగా వారి ఇంటి దైవమైన శ్రీ ఆది చెన్నకేశవ స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది. వారికి ఆలయ పూజారి రమేష్ శర్మ స్వామి, ఆలయ సిబ్బంది స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాలు అందజేశారు, ఈ కార్యక్రమంలో దేవాలయం సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

వారం రోజుల్లో నీటి సమస్యకు పరిష్కారం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని నగరిగుట్ట ప్రాంతంలో నెల కొన్న నీటి సమస్యను వారం రోజుల్లో పరిష్కరిస్తామని ఆ మేరకు మున్సిపల్ కమిషనరు రమణారెడ్డి హామీనిచ్చినట్లు టీడీపీ నాయకులు తెలిపారు. ఈ సమస్య కలెక్టరు దృష్టికి తీసుకెళ్లిన నేపధ్యంలో కమిషనరు ఆ ప్రాంతాన్ని వారితో పాటు కమిషనరు రమణారెడ్డి పరిశీలించారు. నీటి సమస్య గురించి వారు ఆ ప్రాంత ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పులి వెందుల పట్టణ మాజీ అధ్యక్షులు మద్దూరు వెంకటరామిరెడ్డి, మైనార్టీ అధ్యక్షుడు మాభాసా, టీడీపీ యూత్ అధ్యక్షులు నల్లగారి భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

గండి అంజన్న సేవలో ట్రిపుల్ ఐటీ విద్యార్థులు

విశాలాంధ్ర - వేంపల్లి: చక్రాయపేట మండ లం గండిక్షేత్రంలో శ్రావణ మాసం సంద ర్భం గా గండి అంజన్న సేవలో ట్రిపుల్ ఐటీ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు. శ్రావణ మాసం మూడో శనివారం నైవేద్యంలో గండి వీరాంజ నేయ స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు విద్యార్థులు వివిధ సేవలు అందిం చారు. ఎన్ఎస్ఎస్ అధికా రులు అమరేంద్ర కుమార్ సండ్రా, అనిల్ కుమార్ రెడ్డి మాట్లా డుతూ ఆయా ప్రాంతాల నుంచి స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తమ విద్యార్థులు అన్నదానం, లడ్డు విక్రయం, మంచినీరు, రక్తదానం తదితర సేవల్లో పాల్గొన్నారన్నారు. ప్రతి ఏడాది శ్రావణమాస ఉత్సవాల్లో తమ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని భక్తులకు సేవలు అందించారన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర – బద్వేలు : శని వారం బద్వేల్ పట్టణం లోని సిద్దవటం రోడ్డు లో ఉన్న శివాల యం గుడి వద్ద నుండి బయన పల్లి విద్యుత్ సబ్ స్టేషన్ వరకు మెయిన్ రోడ్డుకు ఇరువైపులా బద్వేలు పట్టణ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బద్వేలు పట్టణంలో 10,000 చెట్లు నాటడం లక్ష్యంగా 120 కానుగ చెట్లను నాటే కార్యక్రమం ప్రారంభా నికి బద్వేల్ మున్సిపల్ కమిషనర్ వాకమల్ల నరసింహారెడ్డి,,బద్వేలు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్ యాదవ్ బద్వేల్ పట్టణ అభివృద్ధి సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించే కానుగ చెట్లను నాటడం జరిగినది.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ చెట్లను నాటడం చాలా గొప్ప కార్యక్రమం ప్రతి ఒక్కరూ చెట్లను నాటి పర్యావరణాన్ని కాపాడుతూ ప్రజలకు ఆక్సిజన్ ను అందే విధంగా కృషి చేయాలని బద్వేల్ పట్టణ అభివృద్ధి కమిటీ చేస్తున్న ఈ మహోన్నత కార్యక్రమానికి అభినందలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో పట్టణ అభివృద్ధి కమిటీ సభ్యులు వివిధ ప్రజా సంఘాల నాయకులుపాల్గొన్నారు.

అనుమతులేని మందులు విక్రయిస్తే చర్యలు: ఏడీఏ

విశాలాంధ్ర– పులివెందుల: అనుమతులులేని మందులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పులివెందుల వ్యవసాయశాఖ సహాయ సంచాలకు ప్రభాకర్రెడ్డి హెచ్చరించారు. పులివెందుల పట్టణంలో పులివెందుల, వేముల, లింగాల మండలంలో ఉన్న పురుగుమందులు, ఎరువులు, విత్తనాల లైసెన్స్ డీలర్స్‌తో శనివారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రస్తుతం సాగులో ఉన్న పంటలు వాటికీ పురుగులు, తెగుళ్ళు, ఉధృతి ఎక్కువున్నప్పుడు ఏ మందులు వాడాలి, ఎంత డోస్ వాడాలి అన్న విషయాలను వివరించారు. దుకాణాలల్లో లైసెన్స్ కనిపించేవిధంగా బోర్డును ఏర్పాటు చేయాలని సూచించారు. అనుమతులు ఉన్న మందులు మాత్రమే అమ్మాలి. అమ్మిన వాటికీ కచ్చితంగా బిల్లులు ఇవ్వాలి రోజువారీ అమ్మకాల తరువాత స్టాక్ రిజిస్టర్ లో ఎంటర్ చేసి షాపులో ఉన్న స్టాక్‌తో సరిపోవాలన్నారు. ముఖ్యంగా అనుమతి లేని మందులు అయిన గ్లైఫోసెట్ మందు అమ్మకూడదు ఒకవేళ ఎవరైనా అమ్మినట్లు అయితే తక్షణమే వారి మీద కఠినచర్యలు ఉంటాయి అని తెలిపారు. కాబట్టి ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించి రైతులకు నాన్యమైన మందులు అమ్మి రైతుల శ్రేయస్సు కోసం పాటుపడాలి అని తెలిపారు. ఈ కాయక్రమములో వ్యవసాయాధికారులు సునీల్ కుమర్‌రెడ్డి, చెన్నారెడ్డి, నాగలక్ష్మి, వ్యవసాయ శాస్త్రవేత్తలు శివారెడ్డి బయర్ కంపెనీ, పులివెందుల, వేముల, లింగాల మండలాల ఎరువులు షాప్ డీలర్లు హాజరైనారు.

చైతన్యలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర– వేంపల్లె: వేంపల్లె శ్రీచైతన్య పాఠశాల లో శనివారం కృష్ణాష్టమి వేడుక లు ముందస్తుగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంటు చక్రపాణిరెడ్డి గోకు లాష్టమి వేడుకల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ పద్ధతితో గోపికల వేషధారణలు అలరించాయి. అలాగే నాట్య ప్రదర్శనలు కూడా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠ శాల డైరెక్టర్లు చేతన్‌రెడ్డి, బి చైతన్యరెడ్డి, పాల్గొన్నారు.

సర్పంచ్‌పై దాడికి యత్నం

విశాలాంధ్ర–కొండాపురం: మండలంలోని చామలూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు, గ్రామ సర్పంచ్ రాఘవేంద్ర రెడ్డిపై గ్రామానికి చెందిన రామచంద్రా రెడ్డి, భాస్కర్లు శుక్రవారం రాత్రి దాడి చేశారు. దీనితో బాధితునికి స్వల్ప గాయాలు అయ్యాయి. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తాళ్ల ప్రొద్దుటూరు ఎస్ఐ హృషికేష్ రెడ్డి తెలియజేశారు.

మోడీ పాలన దేశానికి దౌర్భాగ్యం

విశాలాంధ్ర–కడప కలెక్టరేట్ : నారి శక్తి, నారి అధినియం, నారీ సమ్మాన్ అంటూ సొల్లు కబుర్లు చెబుతూ దేశ ప్రజలను దారుణంగా మోసం చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ దౌర్భాగ్యపు పరిపాల నలో దేశమంతట దుశ్శాసన పర్వం శ్రుతి మించి పోవడం దారుణమని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ ఉపాధ్యక్షుడు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ఆందోళన వ్యక్తం చేశారు. కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిరోజు దేశంలో మహిళలపై సుమారు 90 కి పైగా అత్యా చార నేరాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు, నేరాలు, ఘోరాలు అరికట్టడంలో ఘోరంగా విఫల మైన అత్యంత అసమర్థుడైన కేంద్ర హోం మంత్రి అమిత్ షా తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మణిపూర్ రాష్ట్రంలో గత ఏడాది కాలం నుండి మహిళలపై అత్యాచారాలు, ముకు మ్మడి దాడులు, దుశ్శాసన ఘోర ఆకృత్యాలు, అఘాయిత్యాలు జరుగు తున్న ప్పటికీ నేరస్తులను, నేరాలను పూర్తిస్థాయిలో నిర్మూలించ డంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ , హెూం మం త్రి అమిత్ షా ఘోరంగా విఫలమ య్యారన్నా రు. తాజాగా కోల్‌కతా లోని వైద్యురాలిని అత్యంత పాశవికంగా అత్యాచారం చేసి ,హత్య చేయడం ఘోరమన్నారు. యావత్ ప్రపంచం మహిళలపై ఈ అకృత్యాలను మరువకముందే అత్యంత పాపవికంగా ఉత్తరాఖండ్లో స్టాఫ్ నర్స్ తస్లీమ్ జహాన్ ను కూడా రేప్ చేసి హత్య చేసిన ఘటన దేశాన్ని కలచి వేసిందన్నారు. కానీ అక్కడి బిజెపి ప్రభుత్వం మత్తవిద్వేశం అమలు చేస్తూ ఎలాం టి చర్యలు తీసుకోలేదని ధ్వజమెత్తారు. మహిళలపై వరుసగా జరుగుతున్న అత్యాచారాలు హత్యలు నేరాలపై బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందరేశ్వరి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

దివ్యాంగ పిల్లలకు బస్ పాస్‌లు, పలకలు, ప్యాడ్‌లు పంపిణీ

విశాలాంధ్ర– ప్రొద్దుటూరు: ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిస్సా దివ్యాంగుల సేవాసమితి ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా 112వ జయంతి సందర్భంగా పట్టణంలోని వికాస్ విహార్ మానసిక దివ్యాంగుల శిక్షణ కేంద్రంలో దివ్యాంగ పిల్లలకు బస్ పాస్‌లు, పలకలు, ప్యాడ్‌లను ముఖ్య అతిథులుగా హాజరైన ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లికార్జున్ రెడ్డి చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచమే మెచ్చిన అమ్మ ఎంతోమందికి పేదవారికి ఆకలి తీర్చి విద్యాబుద్ధులు నేర్పిన అమ్మ మదర్ థెరిస్సా అన్నారు. ఎంతో మందికి సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి మానవత్వాన్ని మించినది లేదని మనిషికి మరణం ఉంటుంది కానీ మరణం ఉండదని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు షాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ మదర్ థెరిస్సా(ఆగస్టు 26, 1910–సెప్టెంబర్ 5,1997) అగ్నీస్ గోక్షా బోజాక్షుగా జన్మించిన అల్బేనియా దేశానికి చెందిన రోమన్ క్యాథలిక్ సన్యాసిని, భారతదేశ పౌరసత్వం పొంది మిషనరీస్ ఆఫ్ ఛారిటీని భారతదేశంలోని కలకత్తాలో 1950లో స్థాపిం చారని, 45సంవత్సరాల పాటు మిషనరీస్ ఆఫ్ చారిటీని భారతదేశంలో మరియు ప్రపంచంలోని ఇతర దేశాలలో వ్యాపించేలా మార్గ దర్శకత్వం వహిస్తూ, పేదలకు, రోగగ్రస్థులకు, అనాథలకు, మరణశయ్యపై ఉన్నవారికి పరిచర్యలు చేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యురాలు ఝాన్సీ రాణి, సిబ్బంది పాల్గొన్నారు.

మత్తు పదార్థాలతో జీవితం ఛిద్రం

విశాలాంధ్ర–కడప వైవీయూ : మత్తు పదార్థాలు జీవితాలను హరించి వేస్తా యని యోగివేమన విశ్వ విద్యాలయం ఇన్చార్జి ప్రిన్సి పల్ ప్రొఫెసర్ పుత్తా పద్మ అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం యూనిట్–6 ప్రోగ్రాం ఆఫీసర్ డా. కె. మృత్యుంజయ రావు ఆధ్వర్యంలో "డ్రగ్ అండ్ యాంటీ–టొబాకో అవేర్నెస్ ప్రోగ్రామ్"ను శనివారం ఆర్ట్స్ బ్లాక్ లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య పద్మ మాట్లాడుతూ తొలుత సంతోషం కోసం , స్నేహం బలపడేం దుకు అంటూ అలవాటయ్యే మద్యం, మత్తు పదార్థాలు క్రమం గా బలహీన స్థితికి తీసుకొ స్తాయని, యువత అప్రమ త్తంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్, పొగాకు, ఖైనీ, ఓపియం , గుట్కా మద్యం ఇవన్నీ మనుషుల ఆరో గ్యాలను, ప్రవర్తనను దిగజారుస్తా యన్నారు. ఈ అలవాట్లు ఉన్న వాళ్ళ స్నేహం చేయొద్దని తెలి పారు. హ్యూమానిటీ డీన్ ఆచార్య కంకణాల గంగయ్య మాట్లాడుతూ మత్తు పదార్థాలు వాడే వ్యక్తుల వివరాలను సంస్థకు తెలియ జేయాలన్నారు. సమాజం బాగుప డాలంటే మత్తు పదార్థాలను దూరంగా ఉంచాలన్నారు. మీ జీవితాలకు మీరే ఆర్కిటెక్టర్లని గుర్తు చేశారు. సమాజం మార్పు మీతోనే ప్రారంభం కావా లని ఆంగ్ల శాఖ విభాగా ధిపతి ఆచార్య జి. మెర్సీ విజేత విజేత అన్నారు. ఎన్ఎ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా కె. మృత్యుం జయరావు కార్యక్రమాన్ని సమన్వ యం చేశారు. అనంతరం ఇన్చార్జి ప్రిన్సి పల్ ఆచార్య పద్మ విద్యా ర్థుల చేత మత్తు రహిత సమాజం కోసం పాటు పడతామని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్ర మంలో తెలుగు శాఖ ఆచా ర్యులు రమాదేవి, పార్వతి, పి ఎస్ అండ్ పిఏ సహ ఆచార్యులు డాక్టర్ ప్రమీల మార్గరేట్, అధ్యాపకులు డా.టి.సురేష్ బాబు, డా. వినయ్, పి.చిట్టి బాబు, డా.వై. హరిబాబు, డా. ఖాజాపీర్, ఎస్. ఖాజమైనుద్దీన్, ఇంతియాజ్ అహ్మ ద్, డా.బాలాజి నాయక్, డా. వెంకటరమణ, డా. నరసింహ విద్యార్థులు పాల్గొన్నా రు. విశ్వ విద్యాలయంలోని ఆర్ట్స్, సైన్స్, కామర్స్ బ్లాక్ లలో డిజిటల్ బోర్డుల ద్వారా విద్యార్థులకు డ్రగ్, టొబాకో ఉత్పత్తుల వల్ల కలిగే పరిణామాలపై ఆచార్యులు అవగాహన కల్పించారు.

హలో శుభోదయం ప్రారంభం

విశాలాంధ్ర–పులివెందుల: పులివెందుల పట్టణంలో టీడీపీ ఆధ్వర్యంలో హలో శు భోదయం ప్రారంభమైంది. సమస్యలను పరిష్కరించేందుకు టీడీపీ నాయకులు ఆయా వార్డులలో పర్యటించడం, వీలైనంత వరకు వాటికి పరిష్కారం అందించడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. గతంలో వైసీపీ ప్రభుత్వం పాలనలో ఏమైనా సమస్యలు ఉంటే మున్సి పల్ వైస్ చైర్మన్, మున్సిపల్ చైర్మన్ పాల్గొనే వారు. అయితే ఇప్పుడు వైఎస్సార్సీపీ ప్రభుత్వం లేకపోవడం వారు సమస్యలపైన స్పందించక పోవడం వలన ప్రజలు టీడీపీ నాయకుల దృష్టికి తీసుకు వెళుతున్నట్లు తెలుస్తోంది. పులివెందుల పట్టణ ప్రజల నుంచి స్వీకరిం చిన సమస్యలను మున్సిపల్ కమిషనరు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరం కార్యక్రమం మరో ముఖ్య ఉద్దేశం. ఈ నేపథ్యంలో టీడీపీ నాయ కులు కూడా మీకు అండగా ఉంటా మంటూ హామీనిస్తున్నారు. ప్రస్తుతం హలో శుభోద యం కార్యక్రమం ద్వారా సమస్యల పరిష్కా రానికి టీడీపీ నాయకులు కృషి చేస్తు న్నారు. టీడీపీ నాయకుల కృషి, పట్టుదల, అంకిత భావం చూస్తుంటే ముస్ముందు ఎలా ఉంటుం దోన్న చర్చ నడుస్తోంది. ఏది ఏమైనా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎన్డీయే ప్రభు త్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుండటం అభి నం దనీయమని స్థానికులు కొనియాడుతున్నారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: పట్టణంలోని సూపర్‌బజార్ రోడ్డు మొదటలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని టీడీపీ నాయకులు ఈవి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం అక్రమ నిర్మా ణం చేస్తున్న భవనాన్ని టీడీపీ నాయకులు ఈవి సుధాకర్ రెడ్డి, నల్లబోతుల నాగరాజు, టౌన్ బ్యాంక్ అధ్యక్షులు బొగ్గుల వెంకట సుబ్బారెడ్డిలు తదితరులు పరిశీలించారు. గత ప్రభుత్వ హయాంలో మున్సిపాల్టీలోని టౌన్ ప్లానింగ్ విభాగం పూర్తిగా అవినీతి కంపులో కూరుకు పోయిందన్నారు. టౌన్ ప్లానింగ్ సెక్షన్ అవినీతికి అంతులేకుండా పోయిం దన్నారు. సూపర్‌బజార్ రోడ్డు మొదటలో నిర్మిస్తున్న భవనం, ఇళ్ల నిర్మాణానికి అనుమతులు తీసుకొని 3అంతస్తుల షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించడం ఇందుకు నిదర్శణం అన్నారు. జిల్లా కలెక్టర్, మున్సిపల్ ఉన్నతాధి కారులు చొరవ తీసుకొని ఈ అక్రమ నిర్మా ణంపై చర్యలు తీసుకొని అవినీతి పరుడైన టౌన్ ప్లానింగ్ అధికారిపై తక్షణం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ నీటి పారుదల సంస్థ:: కడప విభాగం

షార్ట్ టెండరు ప్రకటన

టెండర్ నోటీసు : 04/ఇఇ/ఆర్‌డబ్ల్యుఎస్/ కెడిపి/ 2024-25 తేది: 24-08-2024

వైయస్ఆర్ జిల్లా యందు 39.00 లక్షల అంచనా విలువ గల వివిధ గ్రాంట్స్ క్రింద మంజూరు అయిన 01 పనుల కొరకు సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షెడ్యూలు దరఖాస్తు చివరి తేది 29.08.2024 టెండరు స్వీకరణకు చివరి తేది: 03.09.2024 మ॥ 3.30 గంటల వరకు .

మిగతా వివరములకు కార్యాలయ పనివేళ యందు సంప్రదించవలసినదిగా కోరడమైనది.

సం/- కార్యనిర్వాహక ఇంజినీర్, కడప డివిజన్, కడప

గ్రామసభల ద్వారా గ్రామాభివృద్ధి సాధ్యం

చంద్రబాబు నేతృత్వంలో గ్రామల దశ దిశ మారనున్నాయి: చమర్తి

విశాలాంధ్ర -రాజంపేట: తెలుగుదేశం,కూటమి ప్రభుత్వంలో గ్రామాల దశ దిశ మారనున్నాయని, గ్రామ సభల ద్వారా సమస్యలను గుర్తించి దేశంలోనే రాష్ట్రంలో గ్రామాలలో సదుపాయాలు కల్పించి ప్రజలకు అందు బాటులోకి తీసుకొచ్చేందుకు మూడు నెలల్లోనే 1500 కోట్లు నిధులు కేటాయించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని పార్లమెంట్ క్యాంప్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.మాట తప్పం మడం తిప్పం అని చెప్పుకునే వైకాపా పార్టీ అభివృద్ధి కూడా చేయ్యం అని నిరూపించిందని, 2014 నుండి 2019 వరకు గ్రామాలలో చంద్రబాబు నాయుడు వేసిన సిసి రోడ్లు, విద్యుత్ దీపాలు తప్ప వైసీపీ ప్రభుత్వ హయాంలో చేసిన ఒక పని కూడా గ్రామాలలో కనిపించలేదన్నారు, అందుకే రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించి సమస్యలను గుర్తించి, ప్రతి గ్రామంలోని ప్రజలకు అన్ని సదుపాయాలు కల్పించి గ్రామాల అభివృద్ధితో దేశంలోనే రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలి పేందుకు కూటమి ప్రభు త్వం కృషి చేస్తుంద న్నారు. అదేవిధంగా అభి వృద్ధి అంటే దోచుకో వడం కాదని, పంచాయ తీలను నిర్వీర్యం చేసి సర్పంచు లకు తెలియ కుండా నిధు లను దోచుకోవడం కాద ని, సర్పంచులను గౌర విస్తూ గ్రామంలో అభి వృద్ధికి నిధులు కేటాయిం చినప్పుడే గ్రామ అభివృద్ధి సాధ్యమని అది ఒక చంద్రబాబు నాయుడు సారథ్యంలోనే సాధ్యమవుతుందని ఈ సందర్భం గా చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మాజీ రోడ్ డెవల ప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గుల్జార్ భాష,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య దర్శి ఇడిమడకల కుమార్,పార్లమెంట్ కార్య నిర్వాక కార్య దర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు,పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్ర హ్మణ్యం నాయుడు,ఎస్కే కరీమ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ రాజు,పట్టణ ప్రధాన కార్యదర్శి మండెం అబూబకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు బహుమతులు ప్రదానం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : స్థానిక కస్తూరి భా పాఠశా లలో 1098, 181 చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్లపై ఆగస్ట్ 14 న నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థినులు హారిక, శాంతి, లక్ష్మి, హర్షితలకు ఎంపీడీవో వరప్రసాద్, ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మిదేవి శనివారం బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ లక్ష్మీదేవి మాట్లా డుతూ...చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్లు, బాల్య వివాహాలపై విద్యార్థినులకు అవగా హన కల్పించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతూ ఉంటే అధికారుల దృష్టికి తీసుకు రావాలన్నా రు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల స్పెషల్ ఆఫీసర్ రెడ్డమ్మ, మండల సూపర్వైజర్లు తదితరులు పాల్గొనడం జరిగింది.

వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : రాష్ట్ర రవాణా,క్రీడా యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆయన సతీమణి హరితమ్మ వివాహ వార్షికోత్సవము సందర్భంగా బండపల్లి వద్దనున్న ప్రేమాలయంలో వృద్ధులకు శనివారం పండ్లు, బ్రెడ్లు, తినుబండారాలు రాజంపేట పార్లమెంటరీ డాక్టర్ సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ షఫినాయక్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా షఫీ నాయక్ మాట్లాడుతూ మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆయురా రోగ్యాలతో, సుఖసంతోషాల తో, నిండు నూరేళ్లు ఉండాలని రానున్న ఐదేళ్లలో రాయచోటి నియోజకవర్గం వర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలని కోరుకుంటున్నామని ఆయన అన్నారు. రాబోయే 10 ఏళ్ల వరకు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండాలని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా కొనసాగి ఆంధ్రప్రదేశ్ ను అన్ని విధాలు గా అభివృద్ధి చేయాలని,యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి నిరుద్యోగ సమస్య లేకుండా చేయాలని కోరుకుంటున్నా మని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల యువ నాయకుడు పకీరయ్య, రవీంద్రనాథ్, కావలి ఆంజనేయులు, షేక్ మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

బిపి,షుగర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మండలంలో బీపీ,షుగర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని కోనంపేట వైద్యాధికారి సిద్దయ్య పేర్కొన్నారు.ఆకాంక్షాత్మక బ్లాక్ కార్యక్రమంలో భాగంగా సంపూర్ణత అభియాన్ కార్యక్రమం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బందికి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి సిద్దయ్య మాట్లాడుతూ వైద్య ఆరోగ్య సిబ్బంది గ్రామాలలో పర్యటించి గర్భవతులను గుర్తించి మొదటి మూడు నెలల లోపే పేర్లు నమోదు చేయించాలన్నారు.30 సంవత్సరాలు పైబడిన వారికి షుగర్ బీపీ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి 100 శాతం పూర్తి చేయాలన్నారు.బిపి,షుగర్ ఉన్నవారికి తీసుకోవలసిన జాగ్రత్తలు,ఆహారపు అలవాట్ల గురించి అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రవీంద్ర, నీతి అభియోగ్ అధికారి వెంకట్రామి రెడ్డి, సూపర్వైజర్ సరస్వతి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



సంస్కృతి, సంప్రదాయాలకు చిహ్నాలు పండుగలు

విశాలాంధ్ర - ఖాజీపేట : భారతీయ సాంప్రదాయాల ప్రకారం చేసుకునే పండుగలు ప్రజలకు సంస్కృతి సాంప్ర దాయాలను తెలుపుతాయని బీరం విద్యాసంస్థల అధినేత బీరం సుబ్బారెడ్డి తెలిపారు. శ్రీకృష్ణుని జన్మదినం సందర్భంగా బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాలలో ఆనందోత్సా హాలతో చిన్ని, చిన్ని కృష్ణుల మధ్య శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగను నిర్వహించారు.ఈ పండుగ ఉత్సవంలో చిన్నారులు చిన్ని చిన్ని కృష్ణులుగా, గోపికలుగా అలంకరణ లతో చూడముచ్చటగా ఆలరించారు. కార్యక్రమానికి బీరం విద్యాసంస్థల అధినేత బీరం సుబ్బారెడ్డి ముఖ్యఅతిథిగా జ్యోతి ప్రజ్వలన గావించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసం ఈ భూమి మీద అవతరించిన అవతార పురుషుడుగా కొనియడారు ,కృష్ణుడి పుట్టుక నుండి ఆయన పెరిగి పెద్దయ్యే వరకు అంతా అద్భుత ఘట్టమే అని, యుగయుగాలుగా ఆయన తత్వం ఆయన జీవితం మానవులను విశేషంగా ప్రభావితం చేస్తోందని వారు తెలిపారు. అలాగే నీ బాధ్యత మాత్రమే నీవు నిర్వర్తించు, అంత వరకు మాత్రమే నీకు అధికా రం ఉంది.ఫలితాల గురించి ఆలోచించకు,అది నీ పని కాదు అని శ్రీకృష్ణుడు అన్నమాట ఆయన గుర్తు చేస్తూ మనం కష్టపడి పని చేస్తే ఫలితం అదే వస్తుంది అని అన్నారు. అందరికీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలతో మరియు కోలాటాలతో అలరించారు. మరియు ఉట్టి కొట్టే కార్యక్రమం అందరిని ఆకర్షించింది. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ బీరం స్వాతి శ్రీకాంత్ , పాఠశాల ప్రిన్సిపల్ శ్వేత,కళాశాల ప్రిన్సిపల్ హేమ్ చందర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు, పి.ఈ.టి లు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావద్దు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర పాలక సంస్థ పరిధిలో చెత్త సేకరణ విషయంలో కార్పొరేషన్ మేయర్, కార్పొరేటర్లు తనకు, తమ ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలన్న ఉద్దేశ్యంతో చేస్తున్న చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి తెలిపారు. కడపలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గత ఎన్నికల సందర్భంగా తమ పార్టీ అధినేత చంద్రబాబు చెప్పినట్లుగా తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎలాంటి జీఓలను జారీ చేయకుండా చెత్త సేకరణకు చేస్తున్న మొత్తాన్ని వెంటనే నిలిపి వేయడం జరిగిందన్నారు. అయితే ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు తాము రివ్యూ సమావేశం నిర్వహిం చగా అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయన్నారు. కడప నగరానికి సంబందించి ప్రజల బాగుగోలు, సమస్యలు పరిష్కరించాల్సిన మేయర్, ఆయా కార్పొరేటర్లు క్రమంగా చెత్త వాహనాలు తగ్గించి కడపకు చెత్తమయం చేసేలా ప్రణాళిక రూపొందించినట్లు స్పష్టమవుతోందన్నారు. పైగా చెత్త సేకరణ పనులకు కార్పొరేషన్‌కు సంబం ధమున్నట్లు జీఓల్లో స్పష్టంగా ఉండగా ఇక్కడ మాత్రం అలాంటి నిబంధనలు అమలు కావడం లేదన్నారు. మేయర్, కార్పొరేటర్ల పదవుల్లో ఉన్న వారికి ఆ పదవికి న్యాయం చేయాలన్నారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే వారే ఉద్యమించే పరిస్థితులు వస్తాయన్నారు. తాను మనసాక్షిగా కడప నియోజకవర్గ ప్రజల సేవకు పునరంకితమయ్యాయని తెలిపారు. అలాగే గంజాయి నిర్మూలనకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళుతున్నామన్నారు. నగరంలో వీధుల్లో సమావేశాలు నిర్వహిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే చర్యలు మానుకోవాలన్నారు. ప్రభుత్వ స్థలాల్లో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్లను సత్వరమే తొలగించాలని, అక్రమార్కులు చేసిన భూ ఆక్రమణలపై చర్యలు తప్పవని, ప్రజలు భూములు, ఇళ్లను కొనుగోలు సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని ఆమె సూచించారు.

దానాల్లోకెల్ల అన్నదానం మిన్న

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అన్ని దానాలలో కెల్లా అన్నదానము మిన్న అని తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు, కృష్ణాలయం చైర్మెన్ చల్లా రాజగోపాల్ పేర్కొన్నారు. శనివారం స్థానిక మైదుకూరు రోడ్డులోని అన్వర్ థియోటర్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా చల్లా రాజగోపాల్ మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానము గొప్పదన్నారు. ప్రతి శనివారము అన్నదాన కార్యక్రమం కుటుంబ సభ్యుల సహకారంతో నిర్వహిస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా రవి, రమణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మండల మీటింగ్ వాయిదా

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట సర్వసభ్య సమావేశం కోరం లేకపోవడంతో వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో రెడ్డయ్య ప్రకటించారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరగాల్సి ఉంది. కేవలం 5 మంది సర్పంచ్‌లు మినహా ఎంపీపీ, ఎంపీటీసీలు సభకు హాజరుకాకపోవడంతో మండల మీటింగ్ వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు.

మంచినీటి పైపులైన్‌ను పునరుద్ధరించండి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : మండలంలోని కొండమాచుపల్లెలో మినరల్ వాటర్ ప్లాం టుకు తొలగించిన మంచినీటి పైపులైన్‌ను పునరుద్ధరించాలని కొండ మాచుపల్లె సర్పంచ్ మేరువ శివనారాయణ ఎంపీడీవో కు శనివారం వినతిపత్రం అందించారు. ఈ మినరల్ వాటర్ ప్లాంటు ద్వారా 5 గ్రామాలకు మంచినీటి సౌకర్యం కలుగు తుందన్నారు. కొంతమంది తెలుగు దేశం నాయకులు మినరల్ వాటర్ ఏటి నుంచి నీరు రాకుండా పైపులైన్ తొలగిం చారన్నా రు. అధికారులు చొరవ తీసుకొని మంచి నీటిపైపులైన్‌నుపునరుద్ధరించాలని కోరారు.

ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర - సుండుపల్లె : ముంద స్తుగా కృష్ణాష్ట మి వేడుకల ను విద్యార్థిని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. శనివారం సుండుపల్లి మండల కేంద్రంలోని వశిష్ట హై స్కూల్ లో విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపి కల వస్త్ర వేషధారణలతో హాజరయ్యారు. సోమవారం కృష్ణాష్టమి సందర్భంగా శనివారమే ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులను ముస్తాబు చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రెడ్డయ్య రాజు విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.

మినీ జాబ్ మేళాలో 14 మందికి ఉద్యోగాలు

విశాలాంధ్ర- రాయచోటి : అన్నమయ్య జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం మినీ జాబ్ మేళాను నిర్వహించారు. ఈ మేళాకు మూడు కంపెనీల నుంచి ప్రతినిధు లు హాజరయ్యారు. జిల్లా నలుమూలల నుంచి 51 మంది నిరుద్యోగులు మేళాకాజ రయ్యారు. హాజరైన వారిలో 14 మంది నిరుద్యోగులను హాజరైన మూడు కంపెనీల యజమా నులు ఎంపిక చేసుకున్నా రు. ఈ కార్యక్రమంలో జిల్లా జూనియర్ ఎంప్లాయ్మెంట్ అధికారి హెచ్.దోసప్ప, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ శివశంకర్, స్కిల్ డెవలప్మెంట్ ప్లేస్మెంట్ అధికారి వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

... వేగవంతం చేయండి

(మొదటి పేజీ తరువాయి) సూచించారు. ప్రస్తుతం వివిధ దశల్లో జరుగుతున్న నిర్మాణ పనులను సంబంధిత క్షేత్రస్థాయి అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేస్తూ.. త్వరితగతిన పూర్తి చేయాల న్నారు. మెటీరియల్, లేబర్ కాంపోనెంట్, బిల్లుల పెండింగ్, ఇసుక, ఇనుము, నీరు, రోడ్లు తదితర అంశాల్లో సమస్యలపై సంబంధిత మున్సిపాలిటీల కమిషనర్లు, మండలాల ఎంపిడివోలు, హౌసింగ్ అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్షించారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తెలియ జేయాల న్నారు. గృహ నిర్మాణాలు జరుగుతున్న అన్ని లేఅవుట ల్లపై ప్రత్యేక దృష్టి సారించి.. గృహ నిర్మాణ లక్ష్యంలో జిల్లాను ప్రథమ స్థానంలో కొనసాగించాలన్నారు. పేదలకు హౌసింగ్ పథకంలో మున్సిపాలిటీలు, మండల స్థాయిలో నిర్దేశిత లక్ష్యాలను అధిగమించాలని, నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి, డిపిఓ ప్రభాకర్ రెడ్డి, డిఆర్డీవో పీడీ ఆనంద్ నాయక్, డ్వామా పీడీ జోయల్ విజయ్ కుమార్, కడప నగర కమీషనర్ వై.ఓ. నందన్, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ ఏఈ లు, డిఈ లు, ఎపిడివోలు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఆంధ్రప్రదేశ్ ఎయి డ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం సహకారం తో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో నారాయణరెడ్డి పల్లి గ్రామం ఎర్రగుంట్ల సమీపంలోని కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలలో శనివారం హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు. డి ఆర్ పి, అల్లావల్లి, ఎన్ ఓ పద్మావతి మాట్లాడుతూ హెచ్.ఐ.వి వ్యాధి పట్ల అవగాహన కల్పించడం వల్ల హెచ్.ఐ.వి కి గురికాకుండా చూసుకోవచ్చు అన్నారు. చికిత్స కన్నా నివారణ మంచిదని తెలిపారు. లైంగిక సంపర్కాలు, కలుషితమైన సూదులు సిరంజీలు, పరీక్షింపబడని రక్తము ద్వారా,హెచ్.ఐ.వి ఉన్న గర్భిణీ నుండి పుట్టబోయే బిడ్డకు సంక్రమి స్తుందని తెలిపారు.ఆసుపత్రులలో హెచ్.ఐ.వి పరీక్షలు చేయించుకున్న వారి వివరాలు గోప్యంగా ఉంచబడ తాయని తెలిపారు. హెచ్ .ఐ.వి. పాజిటివ్ గానిర్ధారణ అయితే ఉచితంగా ఏ ఆర్ టి మందులు ఇవ్వనున్నట్లు తెలిపారు. అన్నమయ్య జిల్లాలో ఆగస్టు 12 నుండి అక్టోబర్ 12 వరకు 200 గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపా రు.యువత, మహిళలు, పొదుపు సంఘాలు, కార్మికులు , ప్రజలను భాగస్వా ములు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో కేజీబీవీ సిబ్బంది లింక్ వర్కర్స్ స్కీమ్ స్టాఫ్ పాల్గొన్నారు.

పీలేరులో ఇదో రకం వైద్య వ్యాపారం

- పోటీలు పడి రోగులను దోచుకుంటున్న ప్రైవేట్ హాస్పిటల్స్
- ఇష్టా రాజ్యాంగా ప్రైవేట్ మెడికల్ షాపులకు అనుమతులు
- ప్రాణాలతో చెలగాటమాడుతున్న మెడికల్ మాఫియా

విశాలాంధ్ర - పీలేరు :జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రైవేట్ హాస్పి టల్స్ యాజమా న్యాలతో కుమ్మక్కవడంతో పీలేరు లో ప్రజారోగ్యం దారితప్పి అనారోగ్యం పాలు అయ్యింది అని బాధితులు ఆవేదన చెందుతు న్నారు. దినదినాభి వృద్ధి చెందు తున్న పీలేరు పట్టణం వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు మూడు పువ్వులు ఆరు కాయలుగా కనిపిస్తోంది. ఇష్టారాజ్యంగా హాస్పిటల్స్ నిర్మాణం ఆపై ఆరోగ్యశ్రీ అనుమతులు పొందడం కేవలం ధనార్జనే ధ్యేయంగా వైద్య వ్యాపారంలో ఈతరం వైద్యులు పోటీలు పడుతున్నారు. అయిన వాటికి కాని వాటికి పరీక్షల పేరుతో వేలాది రూపాయలు వసూలు చేసి ప్రజల ఆరోగ్యాన్ని వీధిన పడేలా చేయడంలో ఈ తరం వైద్యులకు వెన్నతో పెట్టిన విద్య అని చెప్పక తప్పడం లేదు. వైద్యో నారాయణో హరి అన్న నానుడి రాను రాను కనుమరుగవుతోంది. లక్షలాది రూపాయలు ఖర్చు చేసి ఎంబిబిఎస్ లో విద్యాభ్యాసం చేసిన తాము ఖర్చుపెట్టిన డబ్బును అనతి కాలంలోనే వెనక్కు సంపాదించాలి అన్న దృక్పథంతో వైద్య వృత్తిలో ఇష్టా రాజ్యాంగా వ్యవహరిస్తుండడం వారి వృత్తి ధర్మాన్ని ప్రశ్నిస్తోంది. అద్దె భవనంలో ప్రారంభిం చిన హాస్పిటల్ అనతి కాలంలోనే బహుళ అంతస్తుల స్వంత భవనాలలో కొనసాగుతుండడం వారి అక్రమార్జనకు వారి దోపిడీకి నిదర్శనాలుగా నిలువెత్తు సాక్ష్యాలుగా దర్శనమిస్తున్నాయి. ప్రైవేట్ హాస్పిటల్స్ వారి మామూళ్ల మత్తుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, డ్రగ్ ఇన్స్పెక్టర్లు మెడికల్ షాపుల నిర్వహణకు ఇష్టారాజ్యంగా అనుమతులు మంజూరు చేయడం అక్రమ దోపిడీకి మరింత అవకాశం గా మారుతోంది. పత్రికలలో వార్తలు వెలువడితే తనిఖీల పేరుతో విచారణ పేరుతో వచ్చే ఉన్నత స్థాయి వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డ్రగ్ ఇన్స్పెక్టర్లు తమదైన శైలిలో ప్రైవేట్ హాస్పిటల్స్ వారి మామూళ్లకు బానిసలై శభాష్ అంతా బాగుంది అంటూ నివేదికలు ఉన్నతాధికారులకు పంపి తమ తనిఖీల కార్యక్రమాన్ని పర్యాటక వినోద పర్యటనగా మార్చుకునే ప్రబుద్ధులు వైద్య ఆరోగ్యశాఖలో ఉన్నతాధికారుల స్థాయిలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. మరికొందరు ప్రభుత్వ వైద్యులు తమ అక్రమార్జనకు ప్రైవేటు హాస్పిటల్స్ వారితో ఒప్పందం పద్ధతిలో ఒక్కో చికిత్సకు నీకెంత నాకెంత అని వాటాలు వేసుకొని మరి చికిత్సలు అందిం చడానికి తమ విధులను పక్కనపెట్టి హాజరవుతున్నట్లు సమాచారం. ఇలాంటి వారిని ప్రోత్సహిస్తూ ప్రైవేట్ హాస్పిటల్స్ వారు రోగులను పీల్చి పిప్పి చేస్తున్నారు. మరికొందరైతే ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగాలు చేస్తూ ప్రైవేటు ఆసుపత్రులను నిర్వహిస్తూ తమ వైద్య వ్యాపారాన్ని మూడు పువ్వులు 36 కాయలుగా విరబూ యిస్తున్నారు. వైద్యులను చూస్తే చేతులెత్తి మొక్కాలనే ప్రజలు తమ అనారోగ్యాన్ని ఆదాయ వనరులుగా మార్చుకొని వైద్యులు, వైద్య వృత్తికి మాయని మచ్చ తెచ్చేలా వ్యవహరిస్తున్నారు అంటూ ఆవేదన చెందుతున్నారు. చట్ట వ్యతిరేకమైనటువంటి లింగ నిర్ధారణ, అనవసరమైనటువంటి స్కానింగ్ లు, ఎక్స్ రేలు, వివిధ రకాల పరీక్షల పేరుతో తాము సూచించిన కేంద్రాలలోనే పరీక్షలను చేయించుకుని రిపోర్టులను తీసుకురావాలని ఆదేశాలు సైతం జారీ చేస్తున్న డాక్టర్లు ప్రజారోగ్యానికి పట్టిన చీడ పురుగులు అని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత జిల్లా రాష్ట్ర స్థాయి, ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో జరుగుతున్న వైద్య వ్యాపారాన్ని అరికట్టి వైద్య సేవలను ప్రజలకు అందించి ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

..పగడ్బందీగా చేయాలి

(మొదటి పేజీ తరువాయి) ఆరు జిల్లాలలోని ఆరు మండలాలను పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్లను రీ వెరిఫికేషన్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అన్నమయ్య జిల్లాలో వీరబల్లి మండలాన్ని పైలట్ మండలంగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రాజెక్టుకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన నిబంధనల మేరకు పారదర్శకంగా రీ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఇందులో ఎవరి ఒత్తిడికి గురికారాదని సూచించారు. రికార్డ్స్ ఆఫ్ రీ వెరిఫికేషన్ కు సంబంధించి ఒక నిర్దిష్టమైన ప్రొఫార్మా ఇవ్వడం జరిగిందని, సదరు ప్రొఫార్మా లోని అన్ని అంశాలకు సంబంధించి పూర్తిస్థాయిలో విచారణ చేసి నివేదికను సమర్పించాలన్నారు. పైలట్ మండలంగా ఎంపికైన వీరబల్లి మండలంలో ఇంకనూ రీ వెరిఫికేషన్ చేయాల్సిన 135 రిజిస్ట్రేషన్ లను నిబంధనల మేరకు క్షేత్ర స్థాయిలో వెంటనే విచారణ చేసి వారంలోగా నివేదిక సమర్పించాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, సబ్ కలెక్టర్లు మేఘాస్వరూప్, వైదియా దేవి, ఆర్డీవో రంగస్వామి, తాసిల్దార్లు, వీఆర్వోలు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే ఆత్మవిశ్వాసం

(మొదటి పేజీ తరువాయి) యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రాయచోటి పట్టణం, కొత్తపేట శివ రామాలయం నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పవిత్రమైన శ్రావణ మాసంలో దాతలు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమ న్నారు. ఇలా ప్రతి ఒక్కరు భక్తి భావం అలవర్చుకొని సమాజానికి ఉపయోగపడే మంచి పనులు చేయాలని ఆయన ఆకాంక్షించారు.

విగ్రహ ప్రతిష్టలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి : చిన్నమండెం మండలం నడిగడ్డపల్లె, పడమటికోన గ్రామంలో శనివారం సీతారామాలయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ముందుగా మంగళ వాయిద్యాల నడుమ మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

చౌడేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి: రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మల్లెపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా శనివారం ఉదయం చిన్నమండెం, మండలం పడమటికోన గ్రామంలోని చౌడేశ్వరి దేవి దేవాలయంలో కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు మంత్రివర్యులకు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఘనంగా వెంకయ్యస్వామి 23వ ఆరాధన మహోత్సవం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : భగవాన్ శ్రీశ్రీశ్రీ వెంకయ్యస్వామి ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో 22 వ తారీఖు నుండి 24 వరకు మూడు రోజుల పాటు శ్రీశ్రీశ్రీ వెంకయ్యస్వామి 23 వ ఆరాధన మహోత్స వం అత్యంత వైభవంగా జరిగింది.ఉదయం సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, హోమాలు, పూల అలంకరణ తదితర కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దాతలు పారిశ్రామికవేత్త మాదినేని విశ్వేశ్వర నాయుడు,సిరిమావిళ్ల సాలమ్మ,భర్త సుబ్బ రాయుడునాయుడు తదితరులు ఆరాధన మహోత్సవం విజయవంతానికి సహాయ, సహకారాలు అందించారని అధ్యక్షులు కారు మంచి చంద్రయ్య, కోశాధికారి గౌనూతల ప్రభాకర్ పేర్కొన్నారు.గ్రామోత్సవంలో భక్తు లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్ర మంలో గౌరవ అధ్యక్షులు గౌనూతల సుబ్రమ ణ్యం, ఉపాధ్యక్షులు గల్లా వెంకటరమణ, కార్యదర్శి జ్ఞానగారి రఘురామయ్య,ఉప కార్యదర్శి చింతల శివకుమార్, కొండేటి మోహనరంగయ్య, చీర్ల సుబ్రమణ్యం తదితరులు పాల్గొని ఆరాధన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పలు వ్యాధులపై ప్రత్యేక అవగాహన

విశాలాంధ్ర -కడప : ప్రభుత్వ దంత వైద్య కళాశాలలోని ఓరల్ టెక్నాలజీ విభాగం డాక్టర్ ఎన్టీ ఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో సిడిఈ కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది.ఈకార్యక్రమంలో వక్తలు డాక్టర్ కె. కిరణ్ కుమార్ మరియు డాక్టర్ ఎన్. రాజేష్ కృష్ణ లాలాజల గ్రంధులకు సంబంధించి వ్యాధులు మీద ప్రత్యేక ఉపన్యాసం ఇచ్చారు.ఈకార్యక్రమంలో 20 మంది పోస్టు గ్రాడ్యుట్ దంత విద్యార్థులు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.జోత్స్న, అధ్యాపకులు డాక్టర్ సుప్రజ,డాక్టర్ దాశరధి, డాక్టర్ చక్రపాణి,డాక్టర్ స్రవంతి మొదలైనవారు పాల్గొన్నారు.

... తీవ్రగాయాలు

(మొదటి పేజీ తరువాయి) ఆంజనేయస్వామి ఆలయం వద్ద గుర్తులు నివాహనము ఎనుకు వైపున ఢీకొంది. ఈ సంఘటనలో కానిస్టేబుల్ కు తలపై తీవ్ర రక్త గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి రామాపురం ఎస్సై సిబ్బంది తో చేరుకొని తీవ్రంగా గాయపడిన వ్యక్తిని చికిత్స కోసం ప్రైవేటు వాహనం ద్వారా కడప రిమ్స్ తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు.

ప్రతి అమ్మ పేరిట ఒక మొక్క నాటాలి

విశాలాంధ్ర-రామాపురం: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పతి అమ్మ పేరిట ఒక మొక్కను నాటాలని కడప డివిజన్ పరిధిలోని ఫారెస్ట్ సెక్షన్ అధికారి ఎస్ షకీలా అహ్మద్ అన్నారు. మండలంలోని గువ్వల చెరువు ఘాట్ రోడ్డు లోని ఈకో అరణ్య పార్క్ టూరిజం వద్ద శనివారం 30 వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఘాట్ రోడ్డు లో ఈకో అరణ్య టూరిజం పార్కును ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఇక్కడ పార్కు తయారు చేస్తే చుట్టుపక్కల రాష్ట్రంలోని టూరిజం ప్రజలు చూడడానికి ఎంతో చక్కగా ఉంటుందన్నారు. ఈ పాలకొండలు మధ్యలో ఘాట్ రోడ్డు లో మంచి వాతావరణం చక్కటి పచ్చటి కొండలు వచ్చినవారికి ఎంతో ఆనందాన్ని ఇస్తాదనీ అన్నారు. ఈ ప్రాంతాన్ని టూరిజం గా చేయాలని ప్రభుత్వం ఉద్దేశం అన్నారు. ఈ ప్రాంతం చల్లటి వాతావరణంతో పచ్చటి పాలకొండలు ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. ఈ పార్క్ నందు నీడనిచ్చే చెట్లను పూల మొక్కలను నాటడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ ఎఫ్ బి ఓ. భాష, మద్దిమడుగు తూర్పు బీట్ ఫారెస్ట్ సిబ్బంది. టిడిపి నాయకుడు చీకటి హరిప్రసాద్. గువ్వల చెరువు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుల ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గాలివీడు: సెప్టెంబర్ 5 న విద్యుత్ కార్మికుల సమస్యలపై జరిగే ధర్నాను జయప్రదం చెయ్యాలని సీఐటీయూ డివిజన్ ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనువాసులు రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం గాలి వీడులో పర్యటించిన ఆయన స్థానిక విద్యుత్ కార్యాలయంలో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ కాం ట్రాక్ట్ వర్కర్లు,మీటర్ రీడర్స్,పీసు రేటులో పనిచేస్తున్న స్టోర్స్ హమాలీలు,బిల్ కలెక్టర్లు,జెన్కో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అన్ని విద్యుత్ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించాలని పిలుపునిచ్చారు.విద్యుత్ సంస్థలో పనిచేసే ప్రతీ కార్మికుడినీ రెగ్యులర్ చెయ్యాలని,2022 పిఆర్సీ వేతనాల ఆరియర్స్ వెంటనే చెల్లించాలన్నారు. నూతన ఆపరేటర్ల కు పాత ఆపరేటర్లతో సమానంగా రూ.27,953 వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షుడు ఈశ్వరయ్య,వెంకటరమణ, దనుంజయ్ నాయక్,సాయి,శ్రీనువాసులు,ఆనంద్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

బీరం విద్యాసంస్థల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-చెన్నూరు : దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసం ఈ భూమి మీద అవతరించిన అవతార పురుషుడు. శ్రీకృష్ణుని జన్మదినం సందర్భంగా బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాలలో ఆనందోత్సాహాలతో చిన్ని, చిన్ని కృష్ణుల మధ్య నేడు శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగను నిర్వహించారు. ఈ పండుగ ఉత్సవంలో చిన్నారులు చిన్ని చిన్ని కృష్ణులుగా, గోపికలుగా అలంకరణలతో చక్కగా రావడం జరిగింది. బీరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ పండుగలు అనేవి మన సంస్కృతి సంప్రదాయాలను తెలుపుతాయని,కృష్ణుడి పుట్టుక నుండి ఆయన పెరిగి పెద్దయ్యే వరకు అంతా అద్భుత ఘట్టమే అన్నారు.సాంస్కృతిక కార్య క్రమాలతో, కోలాటాలతో అలరించారు. ఉట్టి కొట్టే కార్యక్రమం అందరిని ఆకర్షించింది.ఈ పండుగ వాతావరణానికి డైరెక్టర్ బీరం స్వాతి శ్రీకాంత్,ప్రిన్సిపల్ శ్వేత, ప్రిన్సిపల్ హేమ్ చందర్, ఉపాధ్యాయులు విద్యార్థులు, పి.ఈ.టిలు పాల్గొన్నారు.

మంత్రి పవన్ కళ్యాణ్ ను కలసిన బెజవాడ దినేష్

విశాలాంధ్ర- పీలేరు : గ్రామ సభలకు అన్నమయ్య జిల్లాకి విచ్చేసిన ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, పంచాయతీ రాజ్, అటవీశాఖ, సైన్స్, టెక్నాలజీ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖల మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో పీలేరు జనసేన ఇంచార్జి బెజవాడ దినేష్ కలిశారు. పవన్ ఆత్మీయ పలకరింపుతో తమకు ఉత్సహాన్ని నింపిందని తెలిపారు.ఈ సందర్భంగా పీలేరు నియోజకవర్గం సమస్యలను మంత్రి దృష్టి కి తీసుకెళ్లినట్లు తెలిపారు.

ముమ్మరంగా బీజేపీ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-మదనపల్లె: భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం రాజంపేట జిల్లా కార్యదర్శి సాయి లోకేష్ అధ్యక్షతన శ్రీకృష్ణ కళ్యాణమండపంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా సాయి లోకేష్ మాట్లాడుతూ జిల్లాలోని పార్టీ నాయకులు అందరూ వారి వారి శక్తి మేరకు ఇప్పుడు ఉన్నటువంటి వాతావరణన్ని అనుకూలంగా మార్చుకొని ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వాన్ని నమోదు చేసి ఆంధ్రప్రదేశ్లో రాజంపేట పార్లమెంట్లో అత్యధిక సభ్యత్వాలని చేయాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి మధుకర్ గారు మాట్లాడుతూ సభ్యత్వ నమోదు ప్రక్రియని ఎలా చేయాలో వివరిస్తూ మిస్డ్ కాల్ ద్వారా క్యూఆర్ కోడ్ ద్వారా సభ్యత్వ నమోదులు అత్యధికం చేయాలని ఈరోజు ఏ ఇంటికి వెళ్లిన కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు ఉన్నారని వారిని గుర్తించి వారితో భారతీయ జనతా పార్టీ యొక్క విశిష్టతని తెలియజేసి సభ్యత్వం తీసుకునే లాగా ప్రోత్సహించాలని తద్వారా ఒక విభిన్నమైనటువంటి సిద్ధాంతపరమైనటువంటి భారతీయ జనతా పార్టీని ఆంధ్రప్రదేశ్లో ఉన్న స్థానంలో నిలబెట్టడానికి కృషి చేయాలని గతంలో కూడా పార్టీ అత్యధిక శాతం ఓట్లను ఓట్లను పొందిందని రాజంపేట పార్లమెంట్ లో ఉన్నటువంటి వాతావరణాన్ని ఉపయోగించుకొని ప్రతి కార్యకర్త అత్యధిక శాతం సభ్యత్వాలు చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంటల సురేష్ రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చంద్రమౌళి కో-ఆపరేటివ్ సెల్ రాష్ట్ర కన్వీనర్ గోపాల్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి ప్రశాంత్, ఆకుల కృష్ణమూర్తి, కృష్ణ యాదవ్, అశోక్ గజపతిరాజు, కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ ఓసూరి కిరణ్ కుమార్ మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు షబ్బీర్ అహ్మద్ బిజెపి పట్టణ అధ్యక్షులు బర్నేపల్లి రవికుమార్ భగవాన్ మక్కినేని వేణు తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి

విశాలాంధ్ర-రామాపురం: రామాపురం మండలం, చిట్లూరు గ్రామం హరిజనవాడలోని కొలువు తీరిన ఆంజనేయ స్వామి గుడిలో శనివారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్లూరు గ్రామ ప్రజలు పలు సమస్యలపై మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా సమస్యలపై సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం పోశాల వెంకటరమణ. రాత్రి కి చెక్కభజన సంబంధించి గాలివీటి మల్రెడ్డి కుమారులు లోకేశ్వర్ రెడ్డి. ప్రవీణ్ కుమార్ రెడ్డిలు. మురళీకృష్ణ ప్రతి ప్రదీప్ కుమార్ జెండా ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

రవిచంద్ర పాఠశాలలో ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-గాలివీడు: పట్టణంలోని స్థానిక రవి చంద్ర ఇంగ్లీష మీడియం హైస్కూల్ నందు శనివారం ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు కరెస్పాండ్‌లు షింటో ఇమ్మనుయల్,సైజు థామస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాలలోని చిన్నారులు శ్రీ కృష్ణుడు,గోపికల వేషధారణతో విశేషంగా ఆకట్టు కున్నారు.సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా వుట్టికొట్టే కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులు ఉట్టి కొట్టే తీరు అందరినీ ఆకట్టుకొంది. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు గాలివీడులో మంత్రి రాంప్రసాద్ రెడ్డి పర్యటన

విశాలాంధ్ర-గాలివీడు: నేడు గాలివీడులో రవాణా యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పర్యటించనున్నట్లు టీడీపీ నాయకులు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ప్యారంపల్లి గ్రామం గీదరవాండ్లపల్లెలో టీడీపీ నాయకులు గీదర ఈశ్వరెడ్డి కుమారులు గీదర ధర్మారెడ్డి, నాగభూషన్ రెడ్డి(ఎన్ఆర్ఐ)ఇస్తున్న విందులో ఆయన పాల్గొన నున్నారు.అయనతో పాటు వారి సోదరుడు లక్ష్మీప్రసాద్ రెడ్డి, పలువురు టీడీపీ నాయకులు హాజరుకానున్నారు.ఈకార్యక్రమంలో మండలంలోని పలు సమస్యలు,అభివృద్ధి పనులపై కూడా చర్చిం చనున్నట్లు సమాచారం.

భక్తులతో పోటెత్తిన ఆలయాలు

విశాలాంధ్ర- గాలివీడు: శ్రావణ మాసం మూడవ శనివారం సందర్భంగా పలు దేవాలయాల్లో భక్తులతో కిటకిటలాడాయి. మండలంలోని బ్రాహ్మణవీధి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం, కుమ్మరపల్లి చెరువుకట్టపై ఉన్న ఆంజనేయ స్వామి ఆలయం, గండిమడుగు ఉమామహేశ్వర స్వామి ఆలయం,గోరాన్ చెరువు గుట్ట గట్టు ఆంజనేయ స్వామి ఆలయాల్లో విశేష పూజలు, అన్న దాన కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా శ్రావణ మాసం దృష్ట్యా గాలివీడు పట్టణంలోని బ్రాహ్మణవీధిలో కొలువైవున్న పురాతన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు ఆనంద్ ఆచార్యుల ఆధ్వర్యంలో మూల్ విరాట్ మూర్తికి ప్రత్యేక అలంకరణలు,అభిషేకాలు,నైవేద్యాలు, పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే స్వామివారి దర్శనార్థం భక్తులు బారులు తీరారు. అనంతరం దాతల సహకారంతో దాదాపుగా 400 మంది భక్తులకు అన్నప్రసాధాలను వితరణ గావించారు.ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో శ్రావణ మాసం ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

యువత వ్యాపార రంగంలో రాణించాలి

విశాలాంధ్ర- మదన పల్లి : యువత వ్యాపార రంగంలో రాణించాలని తెలుగు దేశం పార్టీ యువ నాయకుడు జునైద్ అక్బరి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని శేషసాయి కళ్యాణ మండపం సమీపంలో, రామారావు కాలనీకి వెళ్లే దారిలో కొత్తమాచు లోకేష్, సలామత్, గోవర్ధన్ నూతనంగా నిర్మించిన మామ్స్ కిచెన్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను జునైద్ అక్బరీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో మామ్స్ కిచెన్ ఫ్యామిలీ భోజన ప్రియుల ఆదరాభిమానాలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ మాంసాహార ప్రియులకు మా రెస్టారెంట్‌లో విభిన్న వంటకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. వినియోగదారులకు రుచి, శుచికరమైన వెరైటీలు అందించడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాదెళ్ల విద్యాసాగర్, రాటకొండ మధు బాబు, యర్రబల్లి వెంకటరమణ రెడ్డి, జోళపాలెం దేవేంద్ర (చిన్ని), కమాలమర్రి కృష్ణ, జెసిబి మధుసూదన్ రెడ్డి, ఒంటి కొండ వెంకటేష్, కరీముల్లా, జంగాల వెంకటరమణ, కదిరి రాజ్ కుమార్, పెంచుపాడు స్వామి, పూల మురళి, గండికోట గణేష్ బాబు తోపాటు నాయకులు, కార్యకర్తలు, నిర్వాహకులు పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో పీర్ల మాన్యం భూములు సర్వే

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు మండలం దొడ్డిపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న పీర్ల మన్యం భూములను శనివారం జిల్లా వక్ఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్ నేతృత్వంలో స్థానిక రెవెన్యూ అధికారులు సమగ్ర సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ వసీం అక్రమ్ మాట్లాడుతూ దొడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సర్వేనెంబర్ 2022 లో 14.84 ఎకరాలు, సర్వే నెంబర్ 106లో 2.46 ఎకరాల పీర్ల మాన్యం ఉందన్నారు. దురాక్రమణల బారి నుంచి పీర్ల మాన్యం భూములను కాపాడేందుకు సర్వే నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఆ భూములను సమగ్రంగా సర్వే చేయించి స్థానిక రెవెన్యూ అధికారుల ద్వారా సరిహద్దులు ఏర్పాటు చేసి పరిరక్షిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీలేరు మండల సర్వేయర్లు హరి, అన్నపూర్ణ, విఆర్ఓ రవి, పీర్ల మాన్యం ముతవల్లి మోదిన్ భాష(బుజ్జు), వంశపారంపర్య ముజావర్లు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-మదనపల్లి : జాతీయ లోక్ మెగా అదాలత్ ను విజయవంతం చేయాలని మదనపల్లె సెకండ్ ఏ డీజే అబ్రహం ఆదేశాలతో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి శిరీష, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి విజయ్ కుమార్ రెడ్డిలు కోరారు. స్థానిక ఏడీజే కోర్టు హాలులో శనివారం మదనపల్లె సబ్ డివిజన్‌లోని ఎస్ఐ, సిఐ, డీఎస్పీలతో పాటు, న్యాయబదులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ వచ్చేనెల 14న అత్యున్నత న్యాయస్థానాల ఆదేశాలతో జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహించ తలపెట్టినట్లు తెలిపారు. ఈ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని చెప్పారు. రాజీ కాదగ్గ అన్ని రకాల కేసులను కక్ష దారుల అంగీకారం మేరకు అప్పటికప్పుడే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సిబ్బంది మహిత, కృష్ణమూర్తి, న్యాయ వాదులు, బార్అసోసియేషన్ సభ్యులు, సిఐ,ఎస్ఐల డిఎస్పి పాల్గొన్నారు.

మైదుకూరు అర్బన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఆసం

విశాలాంధ్ర-మైదుకూరు : మైదుకూరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన అసం గతంలో ఈయన అన్నమయ్య జిల్లా, కడప జిల్లాలో ఎస్సైగా, సిఐగా పనిచేశారు.

న్యాక్ పీర్ టీం మెంబర్ కోఆర్డినేటర్‌గా బాయినేని ..హర్షం వ్యక్తం చేసిన వైవియు

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వ విద్యాలయం ఎకనామిక్స్ ప్రొఫెసర్ బాయినేని శ్రీనివాసులు నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ (ఎన్.ఎ.ఎ.సి) పీర్ టీంలో మెంబర్ సమన్వయకర్తగా నియమితులయ్యారు. ఈ టీం మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్ లో ఉన్న గవర్నమెంట్ సంజయ్ గాంధీ స్మృతి పోస్ట్ గ్రాడ్యుయేషన్ కళాశాలను ఈ నెల28వ తేదీన సందర్శించనుంది. ఈ బృందంలో ప్రొఫెసర్ శ్రీనివాసులతోపాటు వివిధ రాష్ట్రాలకు చెందిన వైస్ ఛాన్సిలర్ ,ప్రొఫెసర్సు ఉన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ మాసంలో ఆచార్య శ్రీనివాసులు మహారాష్ట్ర లోని మయానిలో ఉన్న ఆర్ట్స్ అండ్ కామర్స్ కాలేజి కి న్యాక్ పీర్ టీం మెంబర్ సమన్వయకర్తగా, తమిళనాడు రాష్ట్రంలోని శ్రీ రామలింగ స్వాదంబిగల్ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ కామర్స్‌నకు న్యాక్ పీర్ టీం మెంబర్ సమన్వయకర్తగా వెళ్లి క్రియాశీలకమైన బాధ్యతలను నిర్వర్తించారు. ఆ క్రమంలో తాజాగా మరోసారి మధ్యప్రదేశ్ పీర్ టీం బృందంలో నియమితులయ్యారు. ఆచార్య బాయినేని శ్రీనివాసులు వైవియు ఎకనామిక్స్ విభాగాధిపతిగా, పలు రాష్ట్రాల విశ్వవిద్యాలయాలు, కళాశాలలకు పొలిటికల్ సైన్స్, ఎకనామిక్స్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్గా కొనసాగుతున్నారు. వై వి యు యూనివర్సిటీ ఫైనాన్స్ కమిటీ మెంబర్గా, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, ఆర్టీఐ యాక్ట్ పిఐఓగా, నేషనల్ అండ్ స్టేట్ ఈవెంట్ కమిటీ కన్వీనర్‌గా పని చేశారు. స్టూడెంట్ వెల్ఫేర్ వెల్ఫేర్ డీన్ గా ప్రశంసనీయమైన పాత్రను పోషించారు. కర్నూలు డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా, రాయలసీమ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ (ఎఫ్ఎసి)గా పని చేశారు. ఆచార్య శ్రీనివాసులు ప్రతిష్టాత్మమైన న్యాక్ పీర్ బృందంలో నియమితులు కావడం పట్ల విశ్వవిద్యాలయం ఉపకులపతి కె. కృష్ణారెడ్డి, కులసచివులు రఘునాథ రెడ్డి, ఉప ప్రధానాచార్యులు పద్మ, అధ్యాపకులు, స్కాలర్లు, విద్యార్థులు అభినందించారు.

హ్యాబిలేట్ లెర్నింగ్ సొల్యూషన్స్ మధ్య అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న మిట్స్

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ హ్యాబిలేట్ లెర్నింగ్ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మధ్య అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు కలశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ఒప్పందం కార్యక్రమం లో కలశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ మరియు ఆ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ డా. కిషోర్. పి లు ఒప్పంద పత్రాల పై సంతకాలు చేసినట్లు ఆయన అన్నారు. ఈ అవగాహన ఒప్పందం ప్రకారం విద్యార్థులు మరియు అధ్యాపకులు స్కిల్ బేస్డ్ ట్రైనింగ్ ను కంపెనీ ద్వార అందజేయడం ముఖ్య ఉదేశ్యం అన్ని అన్నారు. పారిశ్రామిక శిక్షణా కార్యక్రమాలను మరియు అతిథి లెక్చరర్‌లను అందించడానికి అవసరమైన సహాయాన్ని అందించడానికి ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆయన అన్నారు. విద్యార్థులకు ఇంటెర్న్షిప్ లతో పాటు కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని, ఇందుకు కావలసిన శిక్షణను ఆ కంపెనీ అందజేస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ విభాగాధిపతి డాక్టర్ దీపాంకర్ రాయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు మహిళ మృతి

విశాలాంధ్ర-ముద్దనూరు : జమ్మలమడుగు టౌన్ కి చెందిన భాగ్యనగర్ కాలనీకి చెందిన పర్స రామ లక్ష్మమ్మ (51) ప్రమాదవశాత్తు మహిళా మృతి చెందినట్లు ఏయస్ఐ శ్రీనివాసులు తెలిపారు, ఈ నెల 22వ తేదీన తన కొడుకు తో కలిసి మోటార్ సైకిల్‌లో ఎర్రగుంట్ల నుండి జమ్మలమడుగు తిరిగి వెళుతుండగా ముద్దనూరు హసన్నా చర్చి వద్దకు వచ్చేసరికి రామలక్ష్మమ్మ చీర కొంగు మోటార్ సైకిల్ వెనుక చక్రంలో ఇరుక్కుని వెనకకు క్రింద పడగా తలకు బలమైన రక్త గాయం తగలడం వలన కర్నూల్ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడంతో రామలక్ష్మ భర్త ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ శ్రీనివాసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

స్వర్గీయ పఠాన్ ఖాదర్ వలి నాలుగవ వర్ధంతి సంస్మరణ సభ

విశాలాంధ్ర-మదనపల్లె: యువ కవి, రచయిత, ఆర్టీసీ ఉద్యోగి కీర్తిశేషులు పఠాన్ ఖాదరవల్లి సంస్మరణ సభ శనివారం ఎన్ వి ఆర్ లేఅవుట్‌లోని 'కవితా కుటీరం' లో జరిగింది. సంస్మరణ సభలో ఖాదర్ వలీ స్నేహితులు, సాహిత్య అభిమానులు ఆయిన కొందరు సాహితీ మిత్రులు ఆత్మీయంగా పాల్గొన్నారు. ప్రజా చైతన్య స్రవంతి అధ్యక్షులు డాక్టర్ గొల్లపూడి తిరుపతిరావు పఠాన్ ఖాదరవల్లి ని గురించి టి.ఎస్.ఎ.కృష్ణ మూర్తి వ్రాసిన కవిగా ఖాదర్ వలీ జీవిత సాహితీ సాఫల్యం" వ్యాసాన్ని సాహితీ మిత్రులకు చదివి వినిపిస్తూ ఖాదర్ వలీతో తమకున్న అనుబంధాన్ని స్మరణకు తెచ్చుకున్నారు. ప్రఖ్యాత కథా రచయిత వేంపల్లి సికిందర్ ఖాదర్ వలీ "నా కలం కన్నీరొలికింది గ్రంథంలోని కొన్ని కవితలను చదివి వినిపిస్తూ కవితలలో కవి హృదయ ఆర్ద్రత, సామాజిక స్పృహ, నిబద్ధతలను విశ్లేషించారు. విశ్రాంత జైల్ల శాఖ ఉద్యోగి, రచయిత కొడవటి ప్రభాకర్ ఖాదరవల్లితో వున్న సాహితీబంధాన్ని ఆవిష్కరించారు.

14వ వార్డులో ముమ్మరంగా అభివృద్ధి పనులు

విశాలాంధ్ర-మదనపల్లి : ఎమ్మెల్యే షాజహాన్ బాషా పాలనా స్ఫూర్తితో పట్టణం లోని 14వ వార్డులో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని టిడిపి నాయకులు, వార్డు ఇంఛార్జ్ నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) పేర్కొన్నారు. ఇందులో భాగంగా శనివారం వార్డు పరిధిలో మురుగు నీటి కాలువలు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నాగూర్ వల్లి మాట్లాడుతూ మదనపల్లె నియోజకవర్గం అభివృద్ధే, ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా ఎమ్మెల్యే పని చేస్తున్నారని ఆయన అడుగుజాడల్లో వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిరంతరం ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే జహాకి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఆయన నేతృత్వంలో మదనపల్లి నియోజకవర్గం అన్నిరంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

బిల్లులు లేని బంగారం పట్టివేత

విశాలాంధ్ర - కడప : కడప వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి అందిన సమాచారం మేరకు శనివారం ఉదయం ఎస్ఐ అమర్నాథరెడ్డి, సిబ్బంది తోటి రెండో గాంధీ బొమ్మకు వద్దకు వెళ్లి వాహనాలు తనిఖీ చేశారు. ఒక వ్యక్తి మోటార్ సైకిల్ మీద బ్యాగ్‌తో ఉండగా, అనుమానంతో అతన్ని ఆపి పెద్దమనుషుల సమక్షంలో తనిఖీ చేశారు. కడప నగరం బీకేఎంస్ట్రీట్ రాజారామ్ కుమారుడు దేశ్ ముఖ్ భరత్ రాజ రావ్ (41) తెలిపారు. అతని వద్ద ఉండిన బ్యాగ్ ను సోదా చేయగా అందులో కేజీ 560 గ్రాముల బరువు గల బంగారం (బంగారు బిస్కెట్లు, బంగారం కడ్డీలు) ఉన్నాయి. బంగారు గురించి బిల్లులు చూపించమని అడుగగా, అతను బంగారంకు సంబంధించిన ఎలాంటి బిల్లులు లేవని, జీఎస్టీ కట్టకుండా బిజినెస్ చేస్తూ ఉన్నానని చెప్పాడు. ఆ బంగారంను పంచనామా ద్వారా స్వాధీనం చేసుకొని చర్య నిమిత్తం ఇన్‌కమ్‌ట్యాక్స్ డిపార్టుమెంటు, తిరుపతికి రిపోర్ట్ అందజేసినట్లు వివరించారు.

పబ్లిక్ నోటీసు

ఈ పత్రికా ప్రకటన మూలంగా తెలియచేయుడం ఏమనగా రాజశ్రీ ప్రిన్స్పల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారు ఎస్. షకీలా బేగం దాఖలు చేసిన ఐ.పి నెం. 43/2023లో ప్రతివాదులైన ఆర్. గంగాధర్ (ఆర్11), ఎం. ఓబయ్యా (ఆర్15) షేక్ హసీనా (ఆర్ 16), కె. ఉమ (ఆర్ 17) మొగిలి మౌలాలి (ఆర్19) మరియు షేక్ మహబూబ్‌బీ (ఆర్20)లైన మీకు ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియచేయుడం ఏమనగా 27/8/2024 తేది 10.30 నిమిషాలకు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా కాని పై కోర్టుకు హాజరై మీ వాదనలను తెలియచేయవలెను.. మీరు పై తేదీన హాజరు కాని యెడల మీ పరోక్షములో పిటీషన్ తీర్మానించబడును.

ఇట్లు
వి. సుబ్బారెడ్డి
పిటీషనర్ అడ్వకేట్

వేగవంతంగా రెవెన్యూ సేవలను అందించాలి

విశాలాంధ్ర-రాయచోటి : పౌరులకు వేగవంతంగా రెవెన్యూ సేవలను అందించి బాధ్యతాయుతంగా విధులను నిర్వర్తించి రెవెన్యూ శాఖకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ నుండి సబ్ కలెక్టర్లు, ఆర్డీఓ, మండల తాసిల్దార్లు, రెవిన్యూ సిబ్బందితో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రెవిన్యూ సర్వీసులలో భాగంగా ముటేషన్స్, నాలా కనెక్షన్స్, నీటి పన్ను, మీసేవ, ఏపీ సేవ, కుల ధ్రువీకరణ పత్రాల సుమోటో రీ వెరిఫికేషన్ కేసుల ప్రగతి, ఫ్రీ హోల్డ్ భూముల రీ వెరిఫికేషన్, భూఆక్రమణల తొలగింపు, అభివృద్ధి కార్యక్రమాలకు భూమి కేటాయింపులు తదితర అంశాలలో డివిజన్, మండల స్థాయి రెవిన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ, మండల, డివిజన్ పరిధిలో చిత్తశుద్ధితో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. పౌరులకు అవసరమైన రెవెన్యూ సేవలను వేగవంతంగా అందజేసి రెవెన్యూ శాఖకు మంచి పేరు తీసుకురావాలన్నారు. నిర్దిష్ట కాల పరిమితిలోగా సమస్యల పరిష్కారానికి తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలి. బియాండ్ ఎస్ఎల్ఏ పరిధిలోకి అర్జీలు వెళ్లరాదని సూచించారు. జిల్లాలో ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్ల రీ వెరిఫికేషన్, కుల దృవీకరణ పత్రాల సుమోటో రీ వెరిఫికేషన్ కేసులను క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి పరిష్కరించాలన్నారు. మ్యుటేషన్స్ అంగీకారం లేదా తిరస్కారాలను ప్రభుత్వం జారీ చేసిన నిబంధన ప్రకారం పక్కాగా చేయాలి. మ్యుటేషన్స్ కొరకు అభ్యర్థన అందిన వెంటనే ఆన్లైన్ లో ఫారం 8 జనరేట్ చేయాలి. వివిధ అంశాలలో పలు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, మదనపల్లి రాజంపేట సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్, నైదియా దేవి, ఆర్డీవో రంగస్వామి, మండల తాసిల్దార్లు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాలువల్లోని చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలి

కమిషనర్ వై.ఓ.నందన్

విశాలాంధ్ర - కడప కార్పొరేషన్ : నగరం లోని చిన్న పెద్ద కాలువల లో ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలని దోమలు ప్రబలకుండా చూడాలని కమిషనర్ వై ఓ నందన్ అధికారులకు ఆదేశించారు. శనివారం మార్నింగ్ విసిట్లో భాగంగా ప్రకాష్ నగర్ ప్రాంతాన్ని ఇంజనీరింగ్ మరియు శానిటేషన్ విభాగ అధికారులతో కలిసి సమీక్షించారు. ప్రకాష్ నగర్ స్ట్రీట్ సానిటేషన్ డీ-సిల్ట్ పనుల పరిశీలిం చారు. వర్కర్లను ఒక ప్రదేశాన్ని ఎంచుకొని పిచ్చి మొక్కలు తొలగించి, కాలువలో ఉన్న డ్రైనేజీ బ్లాక్ ని క్లియర్ చేయాలని ఆదేశించారు. కాలువలో స్ప్రేయింగ్ కాలువలో స్ప్రేయింగ్, ఆయిల్ బాల్స్ వేపి, దోమలు ఉత్పత్తి కాకుండా చూడాలని ఆదేశాలు ఇచ్చారు. శానిటేషన్ చర్యలు డివిజన్ మొత్తం పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచిం చారు. ప్రతిరోజూ ప్రతి వార్డులో శానిటైజేషన్ మరియు డీ-సిల్ట్ పనులు నిర్వహించ వలసిం దిగా సానిటేషన్ విభాగ అధికారులను ఆదేశించారు. కల్వర్టు కింద నిలువ ఉన్న చెత్త మరియు మురికి నీటిని వెంటనే శానిటైజేషన్ అధికారులు తీసివేయాలని ఆదేశిం చారు. ప్రకాష్ నగర్ హెచ్ డి పి ఈ పైప్ లైన్ సంబం ధించి ఇంటర్ కనెక్షన్స్ పనులను పరిశీ లించి, లీకేజీ పనుల ను త్వరగా పూర్తి చేసి ప్రజలకు నీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులకు సూచించారు. ఈ సందర్శనలో, నగర పరిశు భ్రత, సానిటేషన్ నీటి సరఫరా సమస్యలను పరిష్కరిం చడా నికి సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

కలెక్టరు దృష్టికి పులివెందుల ప్రాంత సమస్యలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల ప్రాంతంలో నెల కొన్న పలురకాల సమస్యలను టీడీపీ నాయకులు కలెక్టరు తోతేటి శివశంకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆ మేరకు వారు కడప కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం కలెక్టరును పులివెందుల అసెంబ్లీ టీడీపీ ఇన్చార్జి బిటెక్ రవి, ఆయన సోదరుడు మారెడ్డి జోగిరెడ్డిలు కలుసుకుని సమస్యలను వివరించారు. త్వరితగతిన సమస్యలను పూర్తయ్యేందుకు చొరవ చూపాలని కలెక్టరును వారు కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కలెక్టరు పూర్తిచేసేందుకు హామీనిచ్చినట్లు బిటెక్ రవి ఈ సందర్భంగా వెల్లడించారు.

గోవింద నామస్మరణతో మార్మోగిన మోరుకొండ

విశాలాంధ్ర -రామసముద్రం : మండలంలోని ఊలపాడు పంచా యతీ దిన్ని పల్లి వద్ద మోరు కొం డలో వెలసిన శ్రీదేవి భూదేవి సమే తుండైన గెవి తిమ్మరాయ స్వామి ఆలయం వద్ద గోవింద నామస్మరణ తో మార్మోగిపోయిం ది హిందు వులకు ఎంత పవిత్రమైన శ్రావణ మాస మూడవ శనివారం ఆలయ అర్చకులు కులశేఖర్ బట్టర్ స్వామి అమ్మ వార్లను ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు అర్చనలు చేసి భక్తుల కు దర్శన భాగ్యం కల్పించారు దాతలు భక్తులకు పెద్ద ఎత్తు న ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు కర్ణాటక రాష్ట్రం నుండి కూడా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తమ మొక్కులను తీర్చుకున్నారు వీర మంగమ్మ వంశస్థులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు అన్నదాన కార్య క్ర మం చేశారు ఆలయ కమిటీ రఘుపతి మునుస్వామి ఈశ్వర శ్రీనివాసులు ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేశారు స్థానిక పోలీసులు ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా భద్రత ఏర్పాటు చేశారు.

యోగ వేమన యూనివర్సిటీ ప్రతిష్టను కాపాడాలి

- ఇన్చార్జి వేసి కృష్ణారెడ్డిని పదవి నుండి తొలగించాలి
- దశలవారి ఆందోళన కార్యాచరణలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప శనివారంలో విలేకరుల సమావేశం నిర్వహిం చడం జరిగింది. అనైతిక కార్యకలాపాలకు పాల్పడిన యోగివేమన విశ్వవిద్యాలయం ఇన్చార్జి ఉప కులపతి ఆచార్య కె.కృష్ణారెడ్డిని తొలగించాల్సిం దేనని కృష్ణారెడ్డికి ఏమాత్రం సిగ్గు శరం ఉన్న వారం రోజులలో రాజీనామా చేసి పదవి నుండి వైదొలగాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా కార్యదర్శి గుజ్జుల వలరాజు అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా కార్యదర్శి వి.గంగా సురేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారు మాట్లాడుతూ అనైతిక కార్యకలాపాలకు లైంగిక వేధింపు లకు పాల్పడిన వారు విద్యాసంస్థలలో ఉన్నత పదవులలో ఉండడం క్షమించరాని నేరమన్నారు. ఆచార్యకే కృష్ణారెడ్డి గత ప్రభుత్వాండతో కృష్ణ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్గా ఉన్నప్పుడు అవినీతి అక్రమాలు అనైతిక కార్యకలాపాలకు పాల్పడ్డాడని గెస్ట్ హౌస్ లోనే అసాంఘిక కార్యకలాపాలు పాల్పడేవాడన్న ఆరోపణలతో ఏసీబీ విచారణ కూడా చేశారన్నారు. వై వియు ప్రిన్సిపాల్ గా ఉన్నప్పుడు కొంతమంది మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం లైంగిక వేధింపులకు పాల్పడటం అనైతిక అరాచకాలకు పాల్పడ్డారన్నారు కృష్ణారెడ్డి అరాచకాలతో ఎంతోమంది జీవితాలు కుటుంబాలు చిన్నాభిన్నమయ్యాయి. ఆయన చేసిన అనైతిక అరాచకాలే మాట్లాడు తున్నామని అవన్నీ వాస్తవమేనన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా వై వి యు ఇచ్చిందన్నారు.కాల్ రికార్డు ఆడియో పై ఫోరెన్సిక్ ల్యాబ్ లో సాంకేతిక పరీక్షలు నిర్వహించడానికి సిద్ధమే అన్నారు. ఎన్ని అరాచకాలకు పాల్పడ్డారో అన్నింటికీ ఆధారాలు ఉన్నాయన్నారు. విచారణ కమిటీలో తన అనుకూలమైన వారిని తనకంటే కిందిస్థాయి వారిని నియ మించుకొని తూతు మంత్రంగా విచారణ చేశారని ఆరోపించారు. యు జి సి నిర్దేశాల ప్రకారం విచారణ జరగలేదన్నారు. మరిన్ని అరాచకాలతో మరో కరపత్రం విడుదల చేస్తామని తెలిపారు. ప్రభుత్వం మారిన ప్రభుత్వ తీరు మారలేదని పాత సీసాలో కొత్త సారన్నట్లు ప్రభుత్వం వ్యవహరిస్తుం దన్నారు. అనైతిక కార్యకలాపాలకు పాల్పడిన వారిని ఉన్నత పదవులలో ఉంచడం సహించరానిదన్నారు అంతే కాకుండా ఈయన కడప కమలాపురం, మైదుకూరు, జమ్మలమడుగు , ప్రొద్దుటూ రు రాయచోటి ఎమ్మెల్యేలు ఈయనకు మద్దతు ఉన్నట్లు విపరీతంగా ప్రచారం చేసుకుంటున్నారని ఆ ఎమ్మెల్యేలందరూ ఈయన చేసిన లైంగిక వేధింపులు అనైతిక కార్యకలాపాలు తెలుసుకోవాలని ఇటువంటి వారికి ఉన్నత పదవులు కట్టబెట్ట వద్దన్నారు . గత నెల రోజులుగా ఆయన పైన లైంగిక ఆరోపణలు పైన విద్యార్థి సంఘాలు నిరసనలు చేస్తున్నా సిగ్గు శరం లేకుండా వి సి సీట్లో కూర్చొని ఉన్నారని ఏమాత్రం సిగ్గు శరం ఉన్న పదవికి మర్యాద పూర్వకంగా రాజీనామా చేసి పదవి నుండి వైదొలగాలన్నారు లేనిపక్షంలో పోరా టం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు అదేవిధంగా జిల్లావ్యాప్తంగా యూనివర్సిటీ కళాశాల బంద్ కూడా చేస్తామని ప్రకటించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కె శివశంకర్, సాహితీవేత్త అని ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు అరుణ్ కుమార్ నగర ఉపాధ్యక్షులు చంద్ర, గణేష్, వెంకట నరసింహ ప్రశాంత జగన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పట్టణంలో యాదవ సేవ సంఘం వారిచే నిర్మించిన శ్రీ కృష్ణాలయం నందు శ్రీ కృష్ణ జయంతి మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు కృష్ణాలయం కమిటి అధ్యక్ష, కార్యదర్శులు చల్లా రాజగోపాల్ యాదవ్, పి.గండి ఆంయజేయులు యాదవ్లు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. కృష్ణ జయంతి వేడుకలను పురస్కరించుకొని కృష్ణాలయంలో ఆదివారం ఉదయం 5గంటలకు శ్రీ వేణుగోపాల స్వామికి సుప్రభాత సేవ, 8గంటలకు గణపతి విశ్వక్సేన పూజ, రక్షా బంధనం, దీక్షా స్వీకరణ, గరుడ కేతన, పతాకావిష్కరణ, గోపూజ, మంగళ హారతి, సాయంత్రం 5:30గంటలకు అంకురార్పణము, అగ్ని ప్రతిష్టాపన, దీక్షా హోమము, ద్వజారోహణము, మంగళహారతి, తీర్ధ ప్రసాద వినియోగ ము, 26వ తేది సోమవారం ఉదయం 5గంటలకు సుప్రభాత సేవ, 8గంటలకు వేణుగోపాల స్వామి మూలవిరాట్కు, ఉత్సవ మూర్తులకు 108 కళశములతో అభిషేకము, గణపతి, నవగ్రహ, మూలమంత్ర హోమము లు, సాయంత్రం 3గంటలకు మాస్టర్ వెంకటేష్ ఆధ్వర్యంలో శ్రీ రామకృష్ణ కోలాట బృందం, సాయంత్రం 5గంటలకు బండి మల్లిక ఆధ్వర్యంలో శ్రీ గరుడ గమణ కోలాట భజన బృందం వారిచే కోలాటం అనంతరం మంగళహారతి, తీర్ధ ప్రసాదముల వినియోగము, రాత్రి 8గంటలకు యడవల్లి రమణయ్య భాగవతార్ వారిచే హరికథ, రాత్రి 12గంటలకు శ్రీ కృష్ణుని జనన కాల సమయములో స్వామి వారికి విశేషపూజ, చిన్ని కృష్ణునికి ఊంజల సేవ, లాలిపాటల కార్యక్రమం, 27వ తేది మంగళవారంయ ఉదయం 3గంటలకు సుప్రభాత సేవ, 4గంటలకు అభిషేకములు, అలంకారములు, 6గంటలకు స్వాతి దర్శణము, 8గంటలకు అర్చనలు, నక్షత్ర హారతి, పూర్ణాహుతి, 10గంటలకు లోకకళ్యాణార్ధం రుక్మిణి సత్యభామ సమేత శ్రీకృష్ణ కళ్యాణము తదితర పూజ కార్యక్రమం జరుగుతాయన్నారు. కృష్ణ ఆలయంలో జరిగే పూజా కార్యక్రమంలో భక్తులు విరివిగా పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

జిల్లా నూతన అధ్యక్షుల ఎంపిక



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి అహర్నిశలు కృషి చేస్తానని నూతన జిల్లా అధ్యక్షు డు, మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి స్పష్టం చేశారు.జిల్లా వైఎస్సా ర్ సీపీ నూతన అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన ఆయన కడప నగరంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డితో కలిసి కార్యకర్తలు, నాయకులను కలిశారు. ఈ సందర్భంగా ముందుగా మహానేత దివంగత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. తనపై నమ్మకం ఉంచి నూతన జిల్లా అధ్యక్షునిగా అవకాశం ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. జిల్లాలోని ఏడు నియోజక వర్గాల్లో ప్రతి ఒక్కరిని కలుపు కొని ముందుకు పోతూ రాబోయే ప్రతి ఎన్నికల్లోనూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసేలా కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకపోయినా, ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం చేస్తే పోరాటాలు ఉధృతంగా చేస్తామని తెలిపారు. జిల్లా లోని ప్రతి కార్యకర్తకు పార్టీ తరపున అండగా ఉంటామ న్నారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడి జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు అభినందించా రు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపి నాయకులు గుమ్మా రాజేంద్ర నాథ్ రెడ్డి, పులి సునీల్ కుమార్, డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, కార్పొరేటర్లు, నాయుకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

బ్యాగులు పంపిణీ

విశాలాంధ్ర-తొండూరు: స్థానిక ప్రభు త్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల కు బ్యాగులు అందజేశారు. ఈ బ్యాగు లను ప్రభుత్వం ఉచితంగా అందిం చినట్లు ప్రిన్సిపల్ మురళీధర్ రావు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకు లు, విద్యార్థులు పాల్గొన్నారు.

మార్కెట్లో అక్రమ కట్టడం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూ రు కూరగాయల మార్కెట్లో అక్రమంగా రూం నిర్మించారని, మున్సిపల్ అధికా రులు అక్రమంగా నిర్మించిన రూంను మున్సిపల్ అధికారులు తొలగించకుం డా చూసిచూడనట్లు వ్యవహరించడం సమంజసం కాదని పలువురు కూరగా యల వ్యాపారస్థులు కోరుచున్నారు. కూరగాయల మార్కెట్లో అందరికి కేవలం బండలను మాత్రమే కేటాయిం చారని అయితే వలీ అనే కూరగాయల వ్యాపారి రూంను నిర్మించడం ఎంత వరకు సమంజసం అన్నారు. అక్రమం గా ఏర్పాటు చేసుకున్న రూంను తొలగించాలని పలువురు వ్యాపారస్థు లు కోరుతున్నారు.